


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
జనవరి 29, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

నిర్మాణాత్మక సలహాలు, సూచనలు ఇస్తే

## ఎవరు కాదన్నారు



- బీఆర్ఎస్ పార్టీపై ధ్వజమెత్తిన ప్రొఫెసర్ కోదండరాం
- తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు కూడా కాలేదన్న కోదండరాం
- ప్రభుత్వం కూలిపోతుంది అనడం సరికాదని బీఆర్ఎస్ కు హితవు
- పైసలతో ఏమైనా చేయగలమనే అహంకారం బీఆర్ఎస్ లో ఉందని విమర్శలు

నిర్మాణ రంగం చాలా వేగంగా

## అభివృద్ధి చెందుతున్నది



- నిర్మాణ రంగంలో గతంలో ఉన్న పెద్ద కంపెనీలు ఇప్పుడు కనిపించడం లేదు
- నిర్మాణ రంగానికి అన్ని విధాల సహకరిస్తాం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

# ఏం జరుగుతోంది?

సీఎం రేవంత్‌తో మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే భేటీ..

రాష్ట్రంలో మారుతున్నా పొలిటికల్ సమీకరణాలు

సీఎం రేవంత్ రెడ్డిని కలిసేందుకు బీఆర్ఎస్ నేతల క్యూ

శనివారం కూడా సీఎం రేవంత్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి కలిశారు

మరికొంత మంది ఎమ్మెల్యేలు కూడా సీఎం రేవంత్‌తో టచ్‌లో ఉన్నట్టు ప్రచారం



**వార్తామిర్రర్, హైదరాబాద్**

తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల వేళ రాజకీయంగా రసవత్తరంగా మారుతోంది. రాష్ట్రంలో పొలిటికల్ సమీకరణాలు మారుతున్నాయి. సీఎం రేవంత్ రెడ్డిని కలిసేందుకు బీఆర్ఎస్ నేతలు క్యూ కడుతున్నారు. దీంతో, రాజకీయంగా చర్చ మొదలైంది. కాగా, తాజాగా రంగారెడ్డి జిల్లా పాలిటిక్స్ హాట్ టాపిక్‌గా మారాయి. నేడు సీఎం రేవంత్ రెడ్డిని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కలిశారు. ఈ క్రమంలో ప్రకాష్ గౌడ్‌కు కాంగ్రెస్ కండువా కప్పి ప్రభుత్వ ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఆహ్వానించారు. ఇక, సీఎం రేవంత్‌తో ప్రకాష్ దాదాపు గంట పాటు చర్చించారు. దీంతో, రాష్ట్రంలో రాజకీయం -మిగతా3లో




# నితీశ్ కుమార్ సరికొత్త రికార్డ్

- బీహార్ సీఎంగా నితీష్ ప్రమాణం
- ఎనిమిది మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం
- బీజేపీ నుంచి విజయ్ కుమార్ సిన్హా, సామ్రాట్ చౌదరి ఉపముఖ్యమంత్రులుగా ప్రమాణస్వీకారం
- జేడీయూ నుంచి ముగ్గురు, బీజేపీ నుంచి ముగ్గురు, హిందూస్థాన్ అవామ్ మోర్చా నుంచి ఇద్దరు
- ఆర్‌జేడీ, కాంగ్రెస్‌తో 18 నెలల పాలనకు ముగింపు




## బిహార్ ప్రజలు నితీష్‌కు వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తారు

- బీజేపీలోకి నితీష్.. ప్రశాంత్ కిషోర్ ఘాటు వ్యాఖ్యలు
- బిహార్ ప్రజలను ఫూల్స్ చేస్తు నితీష్ తెలివితక్కువ పనిచేశారు
- ప్రస్తుతం బీజేపీలో చేరిన నితీష్ 2025లో జరిగే అసెంబ్లీ ఎన్నికల వరకు ఈ పొత్తు ఉండదు
- లోక్‌సభ ఎన్నికల తర్వాత బీజేపీ రాష్ట్రంలో 20 సీట్లకు మించి గెలిచే అవకాశం లేదు
- బీహార్‌లో బీజేపీ ప్రభావం పెరుగుతోందని, అసెంబ్లీ ఎన్నికలలో పెద్ద పాత్ర పోషిస్తుంది



ఆశావహులెందరో?

వారికే బెర్తులు

మంత్రివర్గంలో కొత్తగా ఎవరికి పదవులు ఇవ్వాలో డిసైడ్ చేసేసిన కాంగ్రెస్ హైకమాండ్

ఇంతకీ ఎవరెవరికి రేవంత్ క్యాబినెట్‌లో బెర్త్‌లు కన్‌ఫాం అయ్యాయి?

ఇప్పటికే సామాజిక సమీకరణాలపై కసరత్తు చేసిన కాంగ్రెస్ అదిష్టానం

విస్తరణలో ఆ నాలుగు జిల్లాలకు కచ్చితంగా చోటు కల్పించాల్సి ఉంటుంది

# ఎవరికి ఛాన్స్ దక్కెనో?

## క్యాబినెట్ విస్తరణకు ముహూర్తం ఫిక్స్

**వార్తామిర్రర్, హైదరాబాద్**

తెలంగాణ క్యాబినెట్ విస్తరణకు ముహూర్తం ఫిక్స్ అయిందా? విస్తరణ ఇప్పటికే ఆలస్యం అయిందని కాంగ్రెస్ పార్టీ భావిస్తోందా? మంత్రివర్గంలో కొత్తగా ఎవరికి పదవులు ఇవ్వాలో కాంగ్రెస్ హైకమాండ్ డిసైడ్ చేసేసిందా? ఇంతకీ ఎవరెవరికి రేవంత్ క్యాబినెట్‌లో బెర్త్‌లు కన్‌ఫాం అయ్యాయి? పదవుల కోసం పైరవీలు ఏ స్థాయిలో జరుగుతున్నాయి? -మిగతా3లో

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

# చరిత్రాత్మక నిర్ణయం



- మహాలక్ష్మీ స్కీమ్, కొత్త బస్సులపై సజ్జనార్ కీలక ప్రకటన
- త్వరలోనే 2,375 కొత్త బస్సులు
- ఉచిత ప్రయాణం కారణంగా వికలాంగులకు కేటాయించిన సీట్లలో కూడా మహిళలు కూర్చుంటున్నారు
- ఆర్టీసీ బస్సుల్లో వికలాంగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు నా దృష్టికి వచ్చాయి.
- మహాలక్ష్మీ స్కీమ్ ద్వారా 12కోట్లకుపైగా మహిళలు బస్సుల్లో ప్రయాణం

**వార్తామిర్రర్, హైదరాబాద్**

తెలంగాణలో మహాలక్ష్మి స్కీమ్, కొత్త ఆర్టీసీ బస్సుల గురించి టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే 2,375 కొత్త బస్సులు తీసుకుంటున్నట్టు తెలిపారు. అలాగే, మహాలక్ష్మీ స్కీమ్ ద్వారా 12కోట్లకుపైగా మహిళలు బస్సుల్లో ప్రయాణించినట్టు సజ్జనార్ చెప్పుకొచ్చారు. కాగా, ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ఈరోజు నాంపల్లిలోని తెలుగు వర్సిటీలో బ్లైండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ -మిగతా3లో

## అద్భుత కళాఖండం మోనాలిసా చిత్రపటంపై మరోసారి దాడి



- పారిస్‌లో బుల్లెట్ ప్రూఫ్ షోకేస్ లో ఉన్న మోనాలిసా చిత్రపటం
- ఫ్రాన్స్ లో పర్యావరణ ఉద్యమకారుల నిరసన
- మోనాలిసా చిత్రపటంపై సూప్ పోసిన నిరసనకారులు

# అంచనాలకు మించి...

నో ట్యాక్స్ లిమిట్ రూ.8 లక్షలకు పెంపు..!?

మధ్యంతర బడ్జెట్ అయినప్పటికీ సంపూర్ణ బడ్జెట్‌కు ఉన్నంత అంచనాలు

ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితి పెంపు

మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రయోజనాలు

దీర్ఘకాలిక పన్నుల విధానం, వినియోగం, పొదుపును పెంపొందించే చర్యలు



# చందంపేటలో చెంచులను పట్టించుకోని అధికారులు రాజకీయ నేతలు

**గత ప్రభుత్వాల వైఫల్యాలే చెంచుల వెనుకబాటుకు నిదర్శనం**

**ప్రభుత్వం ఇచ్చిన భూమిని అక్రమంగా లాగేసు ఉంటున్న అమ్మిన రైతులు**

**చెంచు కాలనీ పై వివక్షత చూపుతున్న గ్రామ సర్పంచులు**

**మంచినీరు, విద్యుత్ అందించని అసమర్ధత పాలకులు అధికారులు**








చందంపేట జనవరి 28 వార్త మిర్రర్ :చెంచులను అడవి జాతికి చెందిన చెంచులుగానే గుర్తించారే తప్ప ఇప్పుడున్న జనసంద్రంలో కలిసిన చెంచులుగా గత ప్రభుత్వాలు ఎప్పుడు ఎన్నటికీ గుర్తించలేదని చెంచులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండలం గన్నేర్లపల్లి గ్రామంలోని చెంచు కాలనీ లో చెంచుల బతుకులు ఆగమ్య గోచరంగా ఉన్నాయి. ప్రస్తుత కాలంలో గ్రామాలు పల్లెలు తాండాలు పట్టణాలు అభివృద్ధి చెందుతున్న ఇప్పటికీ అభివృద్ధి చెందని ప్రాంతంగా దేవరకొండ నియోజకవర్గం లో చెంచు కాలనీలు ఉన్నాయి. చెంచు కాలనీ గన్నేర్లపల్లి గ్రామ పంచాయతీ లో ఒక భాగమైన చెంచు కాలనీ గత ప్రభుత్వాలు ఏనాడు తమ కాలనీ వైపు కన్నెత్తి చూడలేదని వారి సమస్యల పట్ల వారి అభివృద్ధి పట్ల ఎప్పుడు నిర్లక్ష్య ధోరణి గానే ప్రభుత్వాలు పనిచేశాయి. తెలంగాణ ఏర్పడ్డాక తెలంగాణ రాకముందు చెంచుల బతుకులు మారలేదని కాలనీలోని సంచులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. దేశం ఎంతో అభివృద్ధి పథంలో ముందుకెళ్తున్నప్పటికీ ప్రస్తుత కాలంలో చెంచులను అడవి జాతి బిడ్డలు గానే చూస్తున్నారు తప్ప వారు గ్రామాలలో ప్రజలలో మామేకంగా మెలగడానికి వారికి అనువైన ప్రదేశాలలో గృహాలు నిర్మించకపోవడం, వారికి ఇందిరా గాంధీ ప్రభుత్వంలో చెంచులను జన సమీకరణలు కలిపేందుకు అప్పటి ఇందిరా గాంధీ ప్రభుత్వంలో చెంచులకు రెండు ఎకరాలు చొప్పున ప్రభుత్వ భూమి ప్రభుత్వమే ఇచ్చినప్పటికీ లబ్ధిదారుల దగ్గర ప్రభుత్వం డబ్బులు వెచ్చించి భూమి కొన్న ఆ భూమిని ప్రస్తుత కాలంలో భూమి అమ్మిన వ్యక్తులేరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక చెంచులను ప్రభుత్వం ఏనాడు పట్టించుకోలేదని కనీసం కాలనీలో తాగునీటి సమస్య గన్నేర్లపల్లి సర్పంచ్ కు విన్నవించుకున్న ఇప్పటికీ ఆ సమస్య అలాగే ఉందని వారు వాపోయారు. చెంచు కాలనీలో ఇప్పటికీ ప్రధానంగా ఉన్న సమస్య కరెంటు సమస్య అని వారు పలుమార్లు గత ప్రభుత్వా ఎమ్మెల్యేలకు ప్రజా ప్రతినిధి ద్వారా తమబోడును వెళ్ళవొచ్చుకున్న గడచిన పది సంవత్సరాలలో ఏనాడు తమ కాలనీ వైపు కన్నెత్తి చూడని ఆ అసమర్థత ఎమ్మెల్యే. ఓట్లకి అడగడానికి మాత్రం ముందుకు వచ్చే గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ తమ సమస్యలను పరిష్కరించాలని తమబోడును ఎన్నడు విన్నవించుకున్న పార్టీ పట్టనట్టుగా వదిలేసేవారని చెంచులు తెలిపారు. కాలనీలలో బతుకుతెరువు లేకుండా పోయిందని కనీసం రెక్కాడితే డొక్కాడని కుటుంబాలు చాలా ఉన్నాయని వారు తెలిపారు. ప్రస్తుతం వారి బతుకు తెరువు కోసం ఆంధ్ర ప్రాంతాలకు వలస వెళ్తున్నారని గ్రామంలో ఏ గడపకు చూసిన ఇంటి ముందు తాళాలు వేసిన తలుపులే కనపడతాయే తప్ప చెంచుల కుటుంబాలు కాలనీలో లేవని వారు తీవ్ర దుఃఖంతో తమ ఆవేదనను వెల్లడించారు.చెంచులపై వివక్షత అధికారుల ద్వారానే ప్రభుత్వాల ధోరణి మారని వైనం:ఉమ్మడి నల్లగొండ, మహబూబ్ నగర్ జిల్లాలో నల్లమలలో నివసిస్తున్న చెంచు తెగ అంతరిస్తోందన్న పరిశోధనా ఫలితాలతో వీరిని కాపాడాలని ప్రభుత్వం 1975 లో నిర్ణయించింది. అనేక ప్రభుత్వాలు వచ్చి వెళ్లిపోయినా, చెంచుప్రజల జీవితాల్లో పెద్దగా మార్పు రాలేదు. పౌష్టికాహారం లేకపోవడం, శుభ్రమైన ఆహారం, సమతుల ఆహారం లేకపోవడం, దోమలు, ఈగలు, ఇతర క్రిమికీటకాలు తదితర కారణాల వల్ల రక్తహీనత, మలేరియా, క్షయ, డయేరియా, వైరల్ ఫీవర్ తదితర రోగాలకు వీరు తరచూ గురవుతూ ఉన్నారు. ఏ ఒక్కరు కూడా పూర్తి ఆరోగ్యంతో ఉన్న దాఖలాలు లేవు. ఏడు దశాబ్దాల సమైక్య రాష్ట్రంలోనూ, రెండున్నరేళ్ల తెలంగాణ రాష్ట్రంలోనూ చెంచులకు ఇప్పటి వరకు ఒరింగింది లేదు.అటవీ ప్రాంతం సమీపంలోని గ్రామాలు, పట్టణాలకు వచ్చి జీవిస్తున్న వారిని మైదాన ప్రాంత చెంచులుగా పేర్కొనవచ్చు. బతుకుతెరువు కోసం దూరప్రాంతాలకు ఉపాధి కోసం వెళ్లినవారు వలస చెంచులు. 2006లో పార్లమెం ట్ ఆమోదించిన అటవీ హక్కుల చట్టం ప్రకారం 'చెంచు రిజర్వ్' అమలు కొనసాగించాల్సి ఉంది. 2008 లో భూపంపిణీ చట్టం తెచ్చారు. చెంచులకు పట్టాలు ఇచ్చారు. భూమిని చూపించడం మరిచారు. అక్కడక్కడా దక్కిన పొలాలు భూస్వాములు, వడ్డీవ్యాపారులకు చేరాయి. సొంతంగా భూమి లేకపోవడంతో చెంచులు తమ ప్రాంతంలోనే కూలీలుగా జీవించాల్సి వస్తోందిచెంచులను గత ప్రభుత్వాలు మరిచిన ప్రస్తుత ప్రభుత్వం గుర్తించాలి:చెంచు కాలనీ గ్రామ పెద్ద లో ఒకరైన దాసరి రాములు మాట్లాడుతూ చెంచు కాలనీలో ఇప్పటికీ చాలామందికి ఆధార్ కార్డులు లేవని ఇదే విషయమై అధికారులకు ఎన్నిసార్లు వెల్లడించిన తమ గోడును పట్టించుకోలేదని చెంచులంటేనే చిన్న చూపుగా చూస్తున్న అధికారులు తమ మాట వింటేనే తీవ్ర కోపాలకు గురవుతారని వారు తెలిపారు. ఇందిరా గాంధీ ప్రభుత్వంలో అప్పటి ప్రభుత్వం చెంచులకు దాదాపుగా 60 కుటుంబాలకు కుటుంబానికి రెండు ఎకరాలు చొప్పున పట్టాలు ఇస్తే ఆ పట్టాలలో అప్పటి నాయకులు ఇప్పటి నాయకులు భూములు తమ పేరు మీద పట్టా చేయకుండా ఇప్పటికీ అలానే దాదాపుగా 30 కుటుంబాల వరకు పట్టాలు కాకుండా భూములు లేకపోయినా వారు చాలామంది ఉన్నారని ఆయన అన్నారు. ఇదే విషయమై కాలనీలోని పట్టాలు లేనటువంటి వారు ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ చెప్పులురిగేలా తిరిగిన ఏ ఒక్క అధికారికి తమపై జాలి కలగలేదని ఇదే విషయమై నల్లగొండ జిల్లా కలెక్టర్ కూడా పలుమార్లు కలిసిన ఏం లాభం లేకుండా పోయిందని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఉన్న పట్టాదారులకు అప్పుడు భూముల అమ్మిన రైతులు తమ వద్ద నుంచి బలవంతంగా భూములను లాక్కుంటున్నారని తమ మీద పట్టా ఉన్న ప్రభుత్వం ఇచ్చే ఏ ఒక్క పథకానికి ఆమె అన్నారు ఉన్నామని వారు తెలిపారు. గత ప్రభుత్వం అందించే రైతుబంధు, రైతు బీమా, బ్యాంకుల్లోని క్రాప్ లోన్లు కూడా తాము ఆనర్హులుగానే ఉన్నామని ఆయన అన్నారు.ఇదంతా చోద్యం చూస్తున్న అధికారులు మాత్రం తమకు వంటి ముట్టినట్టుగా పట్టినట్టుగా తమపై ఏకపక్ష దూరంలో వ్యవహరించడం పట్ల చెంచు కాలనీ ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లడానికి జంకుతున్నారు. కాలనీలోని చాలామందికి అప్పటి ప్రభుత్వం అందజేసిన అంత్యోదయ కార్డులే ఉన్నాయి తప్ప గత ప్రభుత్వం ఏ ఒక్క కుటుంబంలో రేషన్ కార్డులు ఇవ్వడం జరగలేదని ఉన్న అంత్యోదయ కార్డులపై వచ్చే ప్రభుత్వ బియ్యాన్ని తగ్గించి ఇస్తున్నారు తప్ప పెంచిన దాఖలాలు ఎక్కడా లేవని వారన్నారు. ముఖ్యంగా తాగునీటి సమస్యను వివరించి కూడా దాదాపుగా చాలా రోజులు అవుతున్న తాగునీటి సమస్యపై గ్రామ సర్పంచ్ గాని అధికారులు గాని తాగునీటి సమస్యను తీర్చలేదని వారు వాపోయారు. కనీసం విద్యుత్ సమస్యను కూడా ఎన్నోసార్లు వివరించిన కాలనీలో పలు విశేషాలు సంచరిస్తున్న చిన్నపిల్లలకు ప్రమాద సంఘటనగా మారుతున్నాయని విల్లడించిన కానీ అధికారులు గ్రామ సర్పంచ్ పట్టించుకోలేదని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. బతుకుదెరువు కోసం అడవిలో జీవించే మమ్మల్ని గ్రామాలకు గ్రామాలలో మిళితం కావాలనే లక్ష్యంతో అప్పటి ఇందిరాగాంధీ ప్రభుత్వం లో జీవనోపాధికి రెండు ఎకరాలు చొప్పున ఇచ్చిన వ్యవసాయ భూమిని సాగు చేసుకుని జీవిస్తున్న మమ్మల్ని వెలివేసినట్టుగా చూడటమే లక్ష్యంగా అధికారులు గానీ రాజకీయ ప్రతినిధులు గాని ఎవరు తమబోడును ఆలకించడం లేదని ఇచ్చిన భూములనే లాక్కోవడం పేదోడు సొమ్మును ఉన్నోడు లాక్కోవడం అనావితి.ఇప్పటి కైనా ప్రస్తుత ప్రభత్వం చెంచులను గుర్తించి వారి సమస్యలనూ నెరవేర్చాలని వారిని కూడా జనాభా లెక్కల్లో గుర్తించి ప్రభుత్వం అందించే పథకాలు సదుపాయాలు చెంచులకు అందేలా వారిని గుర్తించాలని వారు ప్రభుత్వాన్ని, దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ కోరారు..

# మెరికాకు ఎల్రక్టానిక్స్ ఎగుమతులు రెండు రెట్లు

## 2023 జనవరి- సెప్టెంబర్ గణాంకాలు విడుదల.. రూ.6.6 బిలియన్ డాలర్లు




న్యూఢిల్లీ: భారత్ నుండి అమెరికాకు ఎల్రక్టానిక్స్ ఎగుమతులు 2023 జనవరి%--%సెప్టెంబర్ మధ్య వార్షిక ప్రాతిపదికన రెండు రెట్లు పెరిగి 6.6 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఇండస్ట్రీ బాడీ- ఐసీఈఏ (ఇండియన్ సెల్యులర్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్) తెలిపింది. 6.6 బిలియన్ డాలర్ల విలువైన ఎగుమతులు భారత్ నుంచి ఆల్ టైమ్ గరిష్ట స్థాయని ఐసీఈఏ చైర్మన్ మహీంద్రూ తెలిపారు. ఆయన తెలిపిన సమచారం ప్రకారం, చైనా నుండి అమెరికా మార్కెట్లోకి దిగుమతి అయ్యే ఎల్రక్టానిక్స్ ప్రొడక్టుల వాటా తగ్గింది. ఇటీవలి గణాంకాల ప్రకారం, భారతదేశ ఎల్రక్టానిక్స్ ఎగుమతుల్లో చెప్పుకోదగ్గ పెరుగుదల నమోదయ్యింది. 2021-22 జనవరి-%సెప్టెంబర్ మధ్య అమెరికాకు భారత్ ఎల్రక్టానిక్స్ ఎగుమతుల విలువ 2.6 బిలియన్ డాలర్లు. 2022-23 ఇదే కాలంలో ఈ విలువ సుమారు 253 శాతం పెరిగి 6.6 బిలియన్లకు చేరుకుంది. 2018లో ఈ విలువ 1.3 బిలియన్ డాలర్లయితే, 2022లో 4.5 బిలియన్ డాలర్లని మహీంద్రూ వెల్లడించారు. భారత-అమెరికాల మధ్య మధ్య ద్వైపాక్షిక ఎల్రక్టానిక్స్ వాణిజ్యం కూడా 84 శాతం మేర రికార్డు స్థాయిలో పెరిగిందని పేర్కొన్నారు. 2021-22 జనవరి-సెప్టెంబర్ మధ్య ఈ విలువ 4.9 బిలియన్ డాలర్లయితే, 2022-23 ఇదే కాలంలో ఈ విలువ 9 బిలియన్ డాలర్లకు పెరిగిందని పేర్కొన్నారు. 2023లో ద్వైపాక్షిక ఎల్రక్టానిక్స్ వాణిజ్య విలువ 8.4 బిలియన్ డాలర్లుకాగా, దశాబ్ద కాలంలో ఈ విలువను 100 బిలియన్ డాలర్లు చేర్చాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ బాటలో ఇండో%--%అమెరికా టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**భారీ లక్ష్యం సాధనే ధ్యేయం**

కాగా, భారత్%--%అమెరికా టాస్క్ ఫోర్స్ ఫర్ ఎల్రక్టానిక్స్ కేవలం స్వల్ప కాలిక ప్రయోజనాలకు సంబంధించినది కాదని టాస్క్ ఫోర్స్ ఆన్ ఎల్రక్టానిక్స్ చైర్మన్ ఆర్ఎస్ శర్మ పేర్కొన్నారు. భారీ ఎగుమతులకు సంబంధించి ఒక లక్ష్యాన్ని నెలకొల్పడానికి ఉద్దేశించినదని వివరించారు. "ప్రస్తుత ద్వైపాక్షిక వాణిజ్యం 9 నెలల్లో 9 బిలియన్ డాలర్లుగా అంచనా. ఇది చక్కటి అభివృద్ధిగా మేము పరిగణిస్తున్నాము. ఇప్పుడు మా లక్ష్యం ఈ వేగాన్ని మరింత పెంచడం. అమెరికా ఎల్రక్టానిక్స్ మార్కెట్‌లో భారత్ స్థానాన్ని గణనీయంగా మెరుగుపరచాలన్నది మా లక్ష్యం' అని మీడియాతో ఆయన అన్నారు. అమెరికాకు భారత్ ఎల్రక్టానిక్స్ ఎగుమతుల పెరుగుదల ప్రపంచ ఎల్రక్టానిక్స్ మార్కెట్‌లో మన దేశ సామర్థ్యాన్ని తెలియజేస్తోందని పేర్కొన్నారు. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం ప్రపంచ ఎల్రక్టానిక్స్ వాణిజ్యంలో భారత్ ప్రాముఖ్యతను వెల్లడిస్తోందన్నారు. ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్ ఎగుమతులపై భారత్ ప్రధానంగా దృష్టి సారిస్తున్నట్లు వివరించారు. ఈ విభాగంలో రాబోయే 3 నుంచి 5 సంవత్సరాల్లో 5 రెట్లు వృద్ధిని భారత్ సాధించగలమని తాము భావిస్తున్నట్లు తెలిపారు.

చైనా నుండి అమెరికాకు మొత్తం దిగుమతుల్లో ఎల్రక్టానిక్స్ వాటా 2018లో 46 శాతం. జనవరి%--%సెప్టెంబర్ 2023లో ఇది 24 శాతానికి తగ్గింది. 2018 అనేక చైనా వస్తువులపై 25 శాతం సుంకాలను (ట్రంప్ టారిఫ్‌లు) అమెరికా విధించిన సంగతి తెలిసిందే. మరోవైపు వియత్నాం, తైవాన్‌ల నుంచి అమెరికాకు 2018 నుంచి 2022 మధ్య భారీగా ఎల్రక్టానిక్స్ ఎగుమతులు పెరగడం గమనార్హం. ఆయా దేశాల నుంచి వరుసగా ఎగుమతులు 420 శాతం, 239 శాతం మేర పెరిగాయి. క్లిష్టమైన భౌగోళిక రాజకీయ సమస్యలు, సరఫరా గొలుసులను వైవిధ్యం వంటి అంశాలపై ప్రపంచ వ్యాప్తంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో ఈ పరిణామాలు చోటుచేసుకుంటుండడం గమనార్హం.



## నెల రోజులుగా నీళ్లు లేక ఇబ్బంది పడుతున్న మహ్మదాబాద్ గ్రామ ప్రజలు

భువనగిరి యాదాద్రి –వార్త మిర్రర్ మహమ్మదాబాద్ గ్రామ పంచాయతీలోని వాటర్ ఫిల్టర్ పాడైపోయి దాదాపు నెలరోజులు అవుతున్న స్థానిక సర్పంచ్ పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మహమ్మదాబాద్ గ్రామంలో దాదాపు 6 వాటర్ ట్యాంకులు ఉండగా , స్థానిక సర్పంచ్ ఇంటి ముందు ఉన్న వాటర్ ట్యాంక్లో తప్ప మిగతావాటిలో నీళ్లు లేని దుస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు . సర్పంచ్ తన ఇంటి ముందు ఉన్న వాటర్ ట్యాంక్ నుండి నేరుగా ఇంట్లోకి నల్ల కనెక్షన్ ఏర్పాటు చేసుకొని, వాటర్ ట్యాంకర్లలో నీళ్లు లేక గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి పట్టించుకోవడమే మానివేశారన్నారు దాదాపు రెండు కిలోమీటర్ల దూరంలోఉన్న నారాయణపూర్ గ్రామానికి వెళ్లి ఇబ్బందులు పడుకుంటూ గ్రామస్తులంతా ఫిల్టర్ వాటర్ తెచ్చుకోవలసిన దుస్థితి నెలకొందని వాపోయారు ఇప్పటికైనా గ్రామంలోని వాటర్ ట్యాంకర్లలో శుద్ధి చేసిన నీళ్ళు ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.




## కూలీలతో వెళుతున్న ఆటో అదుపుతప్పి బోల్తా స్పాట్లోనే ఆటోలో ప్రయాణిస్తున్న మహిళ మృతి




డిండి జనవరి 28 వార్త మిర్రర్ :దేవరకొండ-డిండి రోడ్ లో ఆదివారం నాడు సాయంత్రం సమయంలో అదుపుతప్పి కూలీలతో వెళుతున్న ఆటో బోల్తా కొట్టడంతో మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం డిండి మండలం టీ.గౌరారం గ్రామం తంబళ్ల బండ వద్ద మిరప కూలీలతో వెళుతున్న ఆటో తంబాల్ల బండ వద్ద ఒక్కసారిగా ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. బోల్తా పడిన స్పాట్లోనే ఆటోలో ప్రయాణిస్తున్న రాత్లావత్ ముత్యాలి (48) అక్కడికక్కడే మృతి చెందింది. ఆటోలో ప్రయాణిస్తున్న కొంతమంది కూలీలకు తీవ్ర గాయాలు కావడంతో దేవరకొండ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన రాత్లావత్ ముత్యాలి (48) ఢిల్లీ మండలం జాల్ తండా చెందిన మహిళా స్థానికులు గుర్తించారు. వీరంతా మిరప తోటలో కూలీలకు వెళ్లి వస్తుండగా తిరుగు ప్రయాణంలో ఈ ప్రమాదం సంభవించిందని స్థానికుల వెల్లడించారు. గాయపడ్డ వారి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.



## కంచర్ల యాదగిరి రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరికలు

వార్త మిర్రర్ మోత్కూరు జనవరి 28 : దతప్పగూడెం గ్రామంలో కంచర్ల యాదగిరి రెడ్డి ఆధ్వర్యంలో ఇంటిదగ్గర ఎంపిటిసి ఆగవరం లక్ష్మీనారాయణ చారి గ్రామ శాఖ అధ్యక్షులు రాయప్ప కాంగ్రెస్ నాయకులు నారమల్ల రవి పావిరాల రాంబాబు ఎలుగు లింగస్వామి ఎలుగు సతీష్ పుల్లపు వెంకన్న బొడ్డు గణేష్ సమక్షాన గౌ,, శ్రీ,, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది దేశపాక నాగేష్, ముక్కర్ల బిక్షపతి , కందుకూరి బిక్షం గనగాని శ్రీరాములు , శీలం రాజు, కొత్తోజు ఆంజనేయులు , ఎల్లంకి స్వామి , ఎల్లంకి ఉపేందర్ , ఘనగాని లక్ష్మయ్య , ముక్కెర్ల నరసింహ మాతంగి మనోజ్ కుమార్ , ముక్కర్ల నిర్మల మరియు తదితరులు చేరటం జరిగింది.

## నష్టాలను తగ్గించుకున్న పేటీఎం




న్యూఢిల్లీ: ఫిన్‌టెక్ కంపెనీ, పేటీఎం మాతృ సంస్థ వన్97 కమ్యూనికేషన్స్ డిసెంబర్ త్రైమాసికంలో నష్టాలను రూ.222 కోట్లకు తగ్గించుకుంది. క్రితం ఏడాది ఇదే కాలంలో నికర నష్టం రూ.392 కోట్లుగా ఉంది. క్రితం ఏడాది ఇదే కాలంతో పోల్చి చూసినప్పుడు ఆదాయం 38 శాతం వృద్ధితో రూ.2,850 కోట్లకు దూసుకుపోయింది. సబ్‌స్క్రిప్షన్ ఆదాయం గణనీయమైన వృద్ధిని చూసిందని, మార్జిన్లు మెరుగుపడ్డాయని, చెల్లింపుల వ్యాపారం ఆదాయం పెరిగినట్టు పేటీఎం ప్రకటించింది. వర్తకులు వినియోగించే పేటీఎం పేమెంట్ డివైజ్‌లు డిసెంబర్ చివరికి 1.06 కోట్లకు పెరిగాయి. పేమెంట్స్ వ్యాపారం ఆదాయం 45 శాతం పెరిగి రూ.1,730 కోట్లు, నికర చెల్లింపుల మార్జిన్ 63 శాతం పెరిగి రూ.748 కోట్లుగా ఉన్నాయి. మర్చంట్స్ పేమెంట్స్ వ్యాల్యూమ్ (జీఎంవీ) 47 శాతం వృద్ధితో రూ.5.10 లక్షల కోట్లకు చేరింది. ఫైనాన్షియల్ సర్వీసుల ద్వారా ఆదాయం 36 శాతం పెరిగి రూ.607 కోట్లుగా నమోదైంది. డిసెంబర్ త్రైమాసికంలో రూ.15,535 కోట్ల రుణాలను మంజూరు చేసింది. ఇందులో 56 శాతం వృద్ధిని చూపించింది. గడిచిన ఏడాదిలో పేటీఎం ద్వారా రుణాలను తీసుకునే యూజర్లు 44 లక్షలు పెరిగి మొత్తం 1.25 కోట్లకు చేరారు.




## తలసేమియా రోగుల కోసం రక్తదాన శిబిరం

## హెల్తీ లైఫ్ మై బర్త్ రైట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహణ

### రక్త సేకరణ చేసిన సికిల్ సెల్ సొసైటీ సంస్థ

### ఐదేళ్లలో లక్ష యూనిట్ల రక్త సేకరణే లక్ష్యంగా ముందుకు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ 28 జనవరి,

తలసేమియా రోగులకు రక్తకొరతను తీర్చేందుకు హెల్తీ లైఫ్ మై బర్త్ రైట్ సొసైటీ ముందడుగు వేసింది. తమ సంస్థ బాధ్యతగా హైదరాబాద్‌లోని ఐఐసిటి డాక్టర్ జహీర్ మార్గ్ సమీపం లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది. తలసేమియా రోగుల కోసం నిత్యం రక్తసేకరణ చేసే సికిల్ సెల్ సొసైటీ రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తుంది. ఈ శిబిరానికి ముఖ్య అతిథులుగా జగిత్యాల జూనియర్ సివిల్ జడ్జీ పావని కాసుల్లా, కొమరం భీం ఆసిఫాబాద్ జూనియర్ సివిల్ జడ్జీ జక్కుల అనంతలక్ష్మీ, తలసేమియా సికిల్ సెల్ సోసైటీ వైస్ ప్రెసిడెంట్ రత్నవల్లి కొత్తపల్లి హజరయ్యారు. రామశాస్త్రి సోమంచి, జగన్నాధ శాస్త్రి సోమంచి, ప్రకాష్ శాస్త్రి సోమంచి, శ్రవణ్ ప్రకాష్ వారణాసి, రామ్ ఆకెళ్ల, మరియు శ్రీనివాసులు అప్పలచే స్థాపించబడిన హెల్తీ లైఫ్ మై బర్త్ రైట్ సొసైటీ ఆరోగ్యకరమైన జీవనశైలికి సంబంధించిన వివిధ అంశాల గురించి అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. రక్తదాన శిబిరాలను నిర్వహించడంతో పాటు భవిష్యత్తులో అంధ పిల్లలకు, అనాథాశ్రమాలకు, వృద్ధాశ్రమాలకు పుస్తకాలు, బట్టలు పంపిణీ చేయాలని ఆలోచనతో ముందుకు సాగుతున్నారు. హెల్తీ లైఫ్ మై బర్త్ రైట్ సొసైటీ ముఖ్యంగా ఆహారం, నీరు, పర్యావరణ పరిరక్షణ, శారీరక, మానసిక ఆరోగ్యం, తలసేమియా బాధితులకు రక్త సేకరణ అంశాలపై ప్రధాన దృష్టి సారిస్తూ పలు కార్యక్రమాలను నిర్వహిస్తోంది. తలసేమియా సికిల్ సెల్ సొసైటీ సహకారంతో, హెల్తీ లైఫ్ మై బర్త్ రైట్ సొసైటీ తలసేమియా రోగులు ఎదుర్కొంటున్న రక్త కొరతను తీర్చడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ రోగులకు ప్రతి 15-20 రోజులకు 1-2 యూనిట్ల రక్తం అవసరమవుతుంది. కొవిడ్-19 మహమ్మారితో సహా వివిధ కారణాల వల్ల, రక్తదాతల సంఖ్య తగ్గడంతో తలసేమియా రోగులకు రక్త కొరత ఏర్పడింది. హెల్తీ లైఫ్ మై బర్త్ రైట్ సొసైటీ సుమారు ప్రతి 4-5 నెలలకు క్రమం తప్పకుండా రక్తదాన శిబిరాలను నిర్వహించడం ద్వారా తలసేమియా సికిల్ సెల్ సొసైటీకి మద్దతుగా నిలిచింది. అదివారం నిర్వహించిన రక్తదానం శిబిరంలో సుమారుగా 250మంది రక్తదానం చేశారు, 500 వందల యూనిట్ల వరకు రక్తాన్ని సేకరించారు.



## ఎర్రకుంట వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ ఆదివారం దండ కార్యక్రమం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 28... ఎర్రకుంట లో మహనీయులు డాబీఆర్ అంబేద్కర్ బాబు జగ్ జీవన్ రమ్ గార్ల 164వ ఆదివారం దండ కార్యక్రమాన్ని విజయవంతం గా జరిగింది. ఈ కార్యక్రమం లో నాయకులు జంగం అశోక్, శంకర్,గద్ద క్రాంతి కిషోర్,ఇలెని మహేష్,సుమన్,భాస్కర్ తదితరాలు పాల్గొన్నారు.




## వకీల్ సాబ్ గా ఓయూ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 28.... గత 20 ఏళ్ళు గా ఉస్మానియా యూనివర్సిటీలో గత 20 ఏళ్లుగా ఉస్మానియా యూనివర్సిటీ లో ప్రొఫెసర్, డీన్ హెడ్ ప్రిన్సిపాల్ ఇలా అనేక పదవులు నిర్వహించి డిపార్ట్మెంట్ లాఉస్మానియా విశ్వవిద్యాలయానికి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ వకీల్ సాబ్ గా సేవలు అందించనున్నారు. రాష్ట్ర హైకోర్టులో అడ్వకేటుగా ప్రమాణం చేశారు. అనేక అకాడమిక్ సంస్కరణలు తెచ్చి ఉన్నత న్యాయ న్యాయమూర్తుల నుండి మొదలుకుంటే మండల స్థాయి వరకు తయారు చేసిన ఘనత ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ ది. ఆగస్టు 16 న ఏడు ఏళ్ల ప్రొఫెసర్ ఉద్యోగాన్ని వదిలి ఈరోజు తెలంగాణ ఉన్నత న్యాయస్థానంలో న్యాయవాదిగా ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ ను పలువురు న్యాయవాదులు పుష్పగిచ్చాను అందించి అభినందించారు.



### భువనగిరి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కూతురికి కుమారునికి నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 28 :యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలానికి చెందిన భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మన్నె శ్రీధర్ కూతురు మరియు కుమారునికి నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సూదగాని హరిశంకర్ గౌడ్ బిఆర్ఎస్ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు



## యువతీ యువకులకు డ్రైవింగ్ లైసెన్స్ అందజేత

వలిగొండ వార్త మిర్రర్ జనవరి 28

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి భువనగిరి నియోజకవర్గంలోని డ్రైవింగ్ లైసెన్సులు లేని యువతీ, యువకులకు,టు వీలర్,త్రీ వీలర్ ఫోర్ వీలర్,ట్రాక్టర్ అండ్ ట్రాలీ లేర్నింగ్ లైసెన్స్ లను తమ సొంత ఖర్చుల తోటి ఇప్పించడం జరిగింది. అందులో భాగంగానే ఆదివారం రోజున నాతాళ్లగూడెం గ్రామంలో 21 మంది యువకులకు బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్వర్యములో లెర్నింగ్ లైసెన్స్ లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమములో ఎం పి టి సి మోతే నరిసింహ, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు వీరమల్ల బాలేశ్వర్,ఉప సర్పంచ్ పోట్టోల పార్వతమ్మ, మాజి ఎంపీటీసీ ఉద్దగిరి భాస్కర్,ఆత్మ కమిటీ డైరెక్టర్ మోతే లింగస్వామి,మండల యస్సీ సెల్ విభాగం ప్రధాన కార్యదర్శి ఉద్దగిరి సైదులు, మండల రైతు కో ఆర్డినేటర్ ఉద్దగిరి భరత్,వార్డు సభ్యులు మోటే రాములు,కో ఆప్షన్ సభ్యులు కౌడే వీర మల్లయ్య, ఉపాధ్యక్షుడు పొట్టోల రామనర్సింహ,మాజీ ఉప సర్పంచ్ నిమ్మల వసంత,కునపురి నర్సింహపొట్టోల యెట్టయ్య,తధితరులు పాల్గొన్నారు.



## మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేని కలిసిన నూతన ఎస్సై మహేందర్ లాల్

వలిగొండ వార్త మిర్రర్ జనవరి 28

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రములోని పోలీస్ స్టేషన్ కు నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన మరుసటి రోజున స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డినిహైదరాబాదులోని అతని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసిన సబ్ ఇన్స్పెక్టర్ మహేంద్ర లాల్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అందర్నీ కలుపుకొని ముందుకు వెళ్లాలని ఎస్ఐకి సూచించారు. అలాగే యువతకు క్రీడల పట్ల సూచనలు చేస్తూ వారికి అవగాహన కలిగేలా కృషి చేస్తూ వారికి అవగాహన కల్పిస్తూ ముందుకు తీసుకువెళ్లాలని ఆయన అన్నారు. యువతలో ఎలాంటి చెడు ప్రభావాలు రాకుండా చర్యలు తీసుకొని అవగాహన కల్పించాలని అన్నారు.



## ఎస్సీ రిజర్వేషన్ కు మద్దతు తెలిపిన మాజీ సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు.... కొమ్ము శేఖర్ మాదిగ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 28.... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం

అనంతపురం జిల్లా ఉరవకొండలో జరిగిన టీడీపీ బహిరంగసభలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు మద్దతు తెలిపినతెలుగుదేశం పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి శ్రీ.నారా చంద్రబాబు నాయుడు మాదిగలకు న్యాయం చేస్తాం,సామాజిక న్యాయానికి టీడీపీ కట్టుబడి ఉందని హామీ ఇచ్చిన చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలను స్వాగతిస్తున్నామని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఓయూలో మాట్లాడుతూమాదిగలకు ఇచ్చిన మాటకు కట్టుబడాలని గుర్తుచేస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా మాదిగలకు అండగా నిలిచిన పార్టీకే ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ అండదండలు ఉంటాయని..విస్మరించిన పార్టీని మాదిగలు రాజకీయంగా బొందపెడుతారని హెచ్చరించారు.



## యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ చైర్మన్ జన్మదిన సందర్భంగా బస్టాండ్ ఆవరణలో నిరుపేదలకు భోజనం ప్యాకెట్లను పంపిణీ చేసిన సందీప్ రెడ్డి యువసేన

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 28 : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి టౌన్ బస్టాండ్ ఆవరణలో జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి జన్మదినం సందర్భంగా నిరుపేదలకు భోజనం ప్యాకెట్లను మరియు కేక్ కట్ చేసి పంపిణీ చేయండం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎల్మినేటీ సందీప్ రెడ్డి యువసేన అధ్యక్షులు డొప్ప వెంకటేష్ , యాట కుమార్ , బచ్చు వెంకటేష్ , అయూబ్, అబ్దుల్ గఫార్, బాలరాజు, దీపక్, గణేష్, మోహిన్, మసూద్, లాలీ, అభినయక్, అతిక్ మరియు తదితరులు పాల్గొన్నారు.



### శివాజీ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి మరియు క్రీడోత్సవాలకు స్వచ్ఛందంగా విరాళాలు ఇస్తున్న దాతలు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 28 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో త్వరలో నిర్వహించనున్న గెరిల్లా పోరాట యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి మరియు క్రిడోత్సవాలకు శివాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కోరే మల్లేశం మరియు కమిటీ సభ్యులు కోరగా స్పందించి స్వచ్ఛందంగా ముందుకు వస్తున్న దాతలకు హృదయపూర్వక కృతజ్ఞతలు. దాతల వివరాలు: సుడి నరేందర్ రెడ్డి (ఫైనాన్స్ పోసానికుంట) -25,116/- రూ,,లుబీపీర్జాధిగూడ 23వ కార్పొరేటర్ నారెళ్ళ మధుసూధన్ రెడ్డి 20,116/- రూ,,లుబీసింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి (పంచాయితీ కార్యదర్శి)15,116/- రూ,,లుబీజెట్ట పాల్గుణ (కాంగ్రెస్ నాయకులు రాయిపల్లి) -15,116/- రూ,,లుబీడి శ్రీధర్ రెడ్డి(రియల్ ఎస్టేట్) 12,116/-లుబీబచ్చె శ్రీశైలం ( పాలిటెక్నిక్ లెక్చరర్ చాడ) 10,116/- రూ,,లుబీకప్పె ఉపేందర్ ( ఎలక్ట్రానిక్స్ రహీంఖాన్ పేట) 10,116/- రూ,,లుబీమురారిశెట్టి శ్రీశైలం తండ్రి వెంకయ్య - 6116/- రూ,,లుబీగండికోట మధు(సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్) -5116/- రూ,,లుబీపరకాల నర్సయ్య(రిటైర్డ్ టీచర్)- 5116/- రూ,,లుబీఈ కార్యక్రమంలో శివాజీ యువజన మండలి అధ్యక్షులు కోరే మల్లేష్, సభ్యులు మొలుగూరి సత్యనారయణ, తవిటి వెంకన్న, మొలుగురి రాజు, మల్గ క్రాంతి, పైళ్ల రాజు, తొండల అనిల్, పంజాల రాజు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి, నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి దంపతులను కలిసిన మల్లాపూర్ కార్మిక సంఘం నేతలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 28 ..మల్లాపూర్ కు చెందిన పలు కార్మిక సంఘ నాయకులు గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మరియు బీ ఆర్ ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి ను తార్నాక లోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ పలు సమస్యలను తమ కార్మిక నాయకుడు మరియు డిప్యూటీ మేయర్ దృష్టికి తీసుకొచ్చారు. కార్మికులకు తమ ఆరోగ్యం పట్ల ప్రభుత్వం నుంచి మెడికల్ ఇన్సూరెన్స్ కల్పించాలని అలాగే కార్మికులకు ప్రభుత్వం గుర్తించాలని కోరారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని అలాగే వారి జీవనోపాధి, ఆరోగ్యం పట్ల తగిన చర్యలు తీసుకునే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు.



### మాజీమంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జడ్పీ చైర్మన్ జన్మదిన వేడుకలు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 28 :

ఆదివారం రోజు వనస్థలిపురంలో మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ , మాజీ శాసనసభ సభ్యులు గాదరి కిషోర్ , రవీంద్ర కుమార్ , భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముత్యాల మహిపాల్ రెడ్డి , పోచంపల్లి మండల వివిధ గ్రామ సర్పంచులు, పోచంపల్లి బిఆర్ఎస్ మండల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.



### గత కొద్దిరోజుల క్రితం ఆకాలమరణం చెందిన ఓగ్గు సుదర్శన్ కుటుంబానికి 5000/- ల ఆర్థిక సహాయం అందించిన బుగ్గ అంజనేయులు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 28 :

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపల్ 3వ వార్డులో గత కొద్దిరోజుల క్రితం ఓగ్గు సుదర్శన్ ఆకల మరణం చెందారు. వారి కుటుంబానికి తమ వంతు సాయంగా ఆదివారం రోజు బుగ్గ ఆంజనేయులు 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపి సుదర్శన్ ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ణి కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంధారపు భిక్షపతి గౌడ్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుడుగు శ్రీనివాస్ రెడ్డి మొలుగు శ్రీరాములు బరిగే రాంచందర్ పన్నీరు భరత్ ఆలేరు నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ గుడ్ల నరేష్ కుమార్ బూడిద ప్రశాంత్ బూడిద కుమార్ బూడిద పరమేష్ ఇటికాల కృష్ణ బూడిద శివ మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎస్,డబ్ల్యు,యు జెండా ఆవిష్కరణ బహిరంగ సభ ను విజయవంతం చేద్దాం

### (ఐ,ఎన్,టి,యు,సి) నేత నీతి కార్ శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

దిల్ సుఖ్ నగర్ డిపో లో 29:01:2024 మధ్యాహ్నం 3 గంటలకు (ఈ,యు) (టీఎంయూ) (ఎన్ ఎం యు) ఇతర యూనియన్లకు రాజీనామా చేసి వందలాదిమంది ఎస్ డబ్ల్యు యు/ఐ,ఎన్,టి యు,సి లో చేరుతున్న సందర్భంగా అనంతరం బహిరంగ సభ మరియు డిపో నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతున్నది సాయంత్రం ఐదు గంటలకు హైదరాబాద్ రీజినల్ జనరల్ బాడీ సమావేశం ఉన్నది హైదరాబాద్ రిజినల్ నూతన కమిటీని ఎన్నుకోబడును హైదరాబాద్ రీజియన్ లోని రాష్ట్ర రీజినల్ జోనల్ కమిటీ ఇలా సభ్యులు మరియు డిపో ప్రతి డిపో నుండి డిపో అధ్యక్ష కార్యదర్శులు తోపాటు గ్యారేజీ కార్యదర్శితో పాటు మహిళా ప్రతినిధులు ముఖ్య కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని తెలిపారు నేతికార్ శ్రీనివాస్

## రక్త దానం ప్రాణదానం కోరుట్ల సేవాదళ్



కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, జనవరి 28

మానాల గ్రామానికి చెందిన సిద్ధపెల్లి నర్సవ్వ62 అనే వృద్ధురాలికి శస్త్రచికిత్స నిమిత్తం కోరుట్ల పట్టణంలోని ఆసుపత్రిలో చేరగా వైద్యులు బి పాజిటివ్ రక్తం అవసరం అని తెలుపగా విషయం సేవాదల్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు ద్వారా విషయం తెలుసుకున్న నవతేజ( లైక్ మీ సెలూన్), పోసానిపేట గ్రామానికి చెందిన ప్రమోద్ లు తమ రక్తాన్ని దానం చేశారు.నవతేజ ఇప్పటికే 12 సార్లు రక్త దానం చేయగా ప్రమోద్ కొత్తగా రక్త దానం చేశారు. అత్యవసర సమయంలో అపోహలు వీడి యువత రక్తదానంలో ముందుండాలని కోరారు.ఈ సందర్భంగా వారిని సేవాదల్ అధ్యక్షుడు నాగరాజు,ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది,రోగి బంధువులు అభినందించారు..



## బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ ప్రమాద భీమా రెండు లక్షల చెక్కును మృతి చెందిన కార్యకర్త కుటుంబ సభ్యులకు అందజేసిన మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

భవనగిరి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త మునుకుంట్ల బాలశెట్టి ఇటీవల ప్రమాదానికి గురై మరణించడంతో బిఆర్ఎస్ పార్టీ సభ్యత భీమా ద్వారా రెండు లక్షల చెక్కును హైదరాబాద్ పైళ్ళ శేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో కార్యకర్త కుటుంబ సభ్యులకు భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి అందించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోతం శ్రీనివాస్ పాల్గొన్నారు

## మల్కాజిగిరి నుంచి వైష్ణో దేవికి సైకిల్ యాత్ర



వార్త మిర్రర్, మల్కాజ్‌గిరి:మల్కాజిగిరి గీతా నగర్ కు చెందినటువంటి సల్లా శ్రీనివాస్ అనే భక్తుడు మల్కాజిగిరి నుండి జమ్ములోని వైష్ణో దేవి అమ్మవారి దర్శనం కోసం ఆదివారం సైకిల్ యాత్ర ప్రారంభించాడు. హైదరాబాదు నుండి వైష్ణో దేవి అమ్మవారి ని చేరడానికి సుమారు 22 రోజుల సమయం పడుతుందని ఆయన తెలిపారు. గతంలో మహారాష్ట్రలోని తుల్జాపూర్ భవాని మాత దర్శనానికి పాదయాత్ర సైకిల్ యాత్ర చేసినట్లు సల్ల శ్రీనివాస్ తెలిపారు.





## పద్మశాలి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బి ఎల్ అర్

మిర్యాలగూడ, జనవరి:- 2 8 (వార్త మిర్రర్ )మిర్యాలగూడ పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీ ప్రమాణస్వీకారం, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి,మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, మాజీ ఎమ్మెల్యే జులకంటి రంగారెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాసరావు,సంఘ కన్వీనర్ భావాండ్ల పాండు, యర్రమాద రాములు గార్ల చేతులమీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగిందిఈ సందర్బంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పద్మశాలి సంఘం అభివృద్ధికీ,వచ్చే ఎన్నికల్లో, నామినేటెడ్ పదవులలో అవకాశం కల్పించి,మార్కెండేయ స్వామి దేవాలయం నిర్మాణానికి మిర్యాలగూడ పట్టణంలో స్థలమును త్వరలోనే కేటాయించి గుడి నిర్మాణానికి సహకారం అందిస్తా అని హామీ ఇవ్వడం జరిగింది. నూతన అధ్యక్ష, కార్యదర్శిగా జెల్లా రాంబాబు రామా ప్రసాద్, తో పాటు కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ చిలుకూరి సక్కుభాయ్, అమృతం సత్యం, చిలుకూరి రమాదేవి, నవాబ్,డాక్టర్ కృష్ణయ్య, రాపోలు వెంకటేశ్వర్లు, పిల్లమర్రి రమేష్, క్యేమా వెంకటేశ్వర్లు, జిల్లా ప్రభాకర్,మసురం కృష్ణమోర్తి, కోడి జనార్ధన్,సోమయ్య, జెల్లా బిక్షం బాలు, శ్యామ్,రావిరాల నాగేందర్, భాస్కర్,గంజి వెంకటేశ్వర్లు జెల్ల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



## శతచండి సహిత మహారుద్ర యాగము లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి దంపతులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

వనస్థలిపురం ఎం.ఇ. రెడ్డి ఫంక్షన్ హాల్ లో శత చండీ సహిత మహా రుద్ర యాగము లో పాల్గొని కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల లింగస్వామి-విజయలక్ష్మి, కుమారులు గౌతమ్, యశ్వంత్ కుమార్ శతచండి సాహిత మహారుద్ర యాగము నిర్వాకులు బ్రహ్మశ్రీ పగిడిమర్రి శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహించినటువంటి “శతచండి సాహిత మహారుద్ర యాగము” చివరి రోజున కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పలలింగస్వామి, విజయలక్ష్మి ,గౌతమ్ కుమార్, యశ్వంత్ కుమార్, కుటుంబ సమేతంగా .!శతచండి యాగము లో పాల్గొని యజ్ఞం కార్యక్రమాలు నిర్వహించారు. బ్రహ్మశ్రీ పగిడిమర్రి శ్రీనివాస్ శర్మ ఆశీస్సులు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో,వేద పండితులు, నారాయణపూర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## బోయిన్ పల్లి లోని పల్లవి మోడల్ స్కూల్లో నిర్వహించిన ఆరోగ్య శిబిరం విజయవంతం

### పేదల వైద్యం కోసం పల్లవి ఫౌండేషన్ కృషి... చైర్మన్ మల్కా కొమురయ్య

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 28... పల్లవి గ్రూప్ ఆఫ్ ఇనిస్ట్యూషన్స్ చైర్మన్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్ వైస్ చైర్మన్ మల్కా కొమరయ్య నేతృత్వంలో పల్లవి ఫౌండేషన్ వివిధ సేవా కార్యక్రమాలు చేస్తుంది. అందులో భాగంగానే నోవాకేర్ హాస్పిటల్స్ సహకారంతో ఆదివారం బోయిన్ పల్లి లోని పల్లవి మోడల్ స్కూల్లో హెల్త్ క్యాంపెయిన్ నిర్వహించడం జరిగింది. అవసరమైన వారికి రవాణా సౌకర్యం కూడా కల్పించారు. ఈ శిబిరానికి 250 మందికి పైగా హాజరై సద్వినియోగం చేసుకున్నారు.వివిధ స్పెషలైజేషన్లతో కూడిన ప్రత్యేక వైద్యుల బృందం ప్రజలకు సేవలందిస్తూ, సరైన రోగనిర్ధారణలో వారికి సహాయం చేసింది. ఇందులో నోవాకేర్ హాస్పిటల్ సీఈఓ డాక్టర్ ప్రమోద్ గుప్తా (ఎండీ ఫిజీషియన్), డాక్టర్ హాసిని చిట్టప రెడ్డి (గైనకాలజిస్ట్), డాక్టర్ తేజస్విని (జనరల్ ఫిజీషియన్) పాల్గొని పేషెంట్లకు పూర్తి సహాయసహకారాలు అందించారు.పల్లవి ఫౌండేషన్, పల్లవి స్కూల్స్ మేనేజ్మెంట్ మరియు నోవాకేర్ హాస్పిటల్స్ ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపడుతున్నందుకు అక్కడి వచ్చిన పేషెంట్లు అభినందించారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి శిబిరాలను మరింత తరచుగా నిర్వహించాలని అభ్యర్థించారు.



## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడవాలి: పామేన భీమ్ భరత్

శంకర్‌పల్లి: జనవరి 28: (వార్త మిర్రర్స్ న్యూస్): ఉరుకులు, పరుగుల జీవన విధానంలో ఒత్తిడికి గురవుతున్న ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడవాల్సిన అవసరం ఉందని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్ అన్నారు. ఆదివారం శంకర్‌పల్లి మండల పరిధి మహాలింగపురం గ్రామంలో గల మల్లన్న ఆలయంలో జరిగిన కళ్యాణోత్సవంలో భీమ్ భరత్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ మన సంస్కృతీ సంప్రదాయాలను భావి తరాలకు అందించే బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ శ్రీకాంత్, మాజీ సర్పంచ్ సురేష్ రెడ్డి, నాయకులు రఘుపతి రెడ్డి, మండల, మున్సిపల్ కాంగ్రెస్ ఉన్నారు.



## వైబోగంగా శ్రీ మేడలాంబ కేతమాంబ సహిత శ్రీ మల్లికార్జున జాతర

వార్త మిర్రర్ కథలాపూర్ ప్రతినిధి జనవరి 28

జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం తాండ్రియాల గ్రామంలో ఆదివారం రోజున శ్రీ మేడలంబ కేతమాంబ శ్రీ మల్లికార్జున స్వామి వారి 14 వ కల్యాణ మహొత్సవ జాతరను గ్రామ ఆచార సంఘము ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి జాతరకు చుట్టూ ప్రక్కన గ్రామాల నుండి కూడా భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అలాగే ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ గడీల గంగప్రసాద్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ నాగరాజు, బ్లాక్ అధ్యక్షులు ఎండి. అజీమ్, మాజీ ఎంపీపీ తోట్ల అంజయ్య,పులి హరిప్రసాద్, దేశవేణి గంగా మల్లయ్య,జక్కని ప్రసాద్,కడారి శ్రీనివాస్,ఊర్మల్ల చారి,రొక్కం సంజీవ్ రెడ్డి, ఆచార సంఘము సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

మందమర్రి జనవరి 28: వార్త మిర్రర్ ప్రతినిధి విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో సైతం రాణించాలని పట్టణ శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ ఏ నవీన్ కుమార్ అన్నారు.ఆదివారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, సిరిసిల్ల జిల్లాలో శ్రీ చైతన్య విద్యాసంస్థల జోనల్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించగా, ఆ పోటీల్లో పట్టణానికి చెందిన శ్రీ చైతన్య విద్యార్థులు పలు క్రీడల్లో బహుమతులు సాధించారన్నారు.జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో 15 శ్రీ చైతన్య బ్రాంచ్ లకు చెందిన సుమారు రెండు వేల మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ఈ పోటీల్లో పట్టణ పాఠశాల చెందిన విద్యార్థులు విక్రమ్ ఆదిత్య, గౌరవ్ లు క్యారమ్ సీనియర్స్ డబుల్ విభాగంలో ప్రథమ బహుమతి సాధించారన్నారు. చదరంగం బాలికల సీనియర్ విభాగంలో శ్రీనిధి మొదటి బహుమతిని కైవసం చేసుకుందని తెలిపారు. అదేవిధంగా 4ఐ100 మీటర్ల రిలే పరుగు పందెంలో బాలికల విభాగంలో సాయి శ్రీజ, సమీక్ష, వైష్ణవి, శ్రీహర్ష ప్రథమ బహుమతి సాధించగా,4ఐ100 మీటర్ల రిలే పరుగు పందెంలో బాలుర విభాగంలో రాహుల్ ప్రణవ్, పవన్, చుంచు రీతీష్ లు బహుమతి సాధించగా, 100 మీటర్ల పరుగు పందెంలో రాహుల్ ప్రణవ్ మొదటి బహుమతి కైవసం చేసుకున్నాడన్నారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులను శ్రీ చైతన్య పాఠశాల విద్య సంస్థల డైరెక్టర్, చైర్మన్ లు మల్లంపాటి శ్రీ విధ్య, శ్రీధర్ లు,ఏజిఎం రాజు, కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు, పట్టణ పాఠశాల ప్రిన్సిపాల్ ఏ నవీన్ కుమార్, ఉపాధ్యాయులు,పిఇటీ లు రమేష్, ఏఓ ఇర్ఫాన్ లు అభినందించారు.




## కోల్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ అండ్ డ్రైవర్స్ డివిజన్ అధ్యక్షుడిగా ఈర్ల రవి

మందమర్రి జనవరి 28: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణి కాలరీస్ కోల్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ (ఏఐటియుసి)డివిజన్ అధ్యక్షుడిగా ఈర్ల రవి ని నియమించడం జరిగిందని యూనియన్ బెల్లంపల్లి రీజియన్ గౌరవ అధ్యక్షుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ తెలిపారు. పట్టణంలోని ఏఐటీయూసి కార్యాలయంలో ఆదివారం యూనియన్ సమావేశాన్ని యూనియన్ బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడు భోగే ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో డివిజన్ నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. డివిజన్ గౌరవ అధ్యక్షుడిగా భీమానాథని సుదర్శన్,అధ్యక్షుడిగా ఈర్ల రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా బబ్బెర కుమార్,ఉపాధ్యక్షులుగా అంకుష్, పల్లె కుమార్, ప్రధాన కార్యదర్శిగా నీరటి శ్రీశైలం, సహాయ కార్యదర్శిగా ఏ తిరుపతి, భేతి రమేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా బబ్బెర నర్సింగ్,బబ్బెర రవి, కోశాధికారిగా గుర్రపు రాజేషం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో యూనియన్ బెల్లంపల్లి రీజియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల దాస్,రీజియన్ ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి పౌలు,కార్మికులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పాలనలో పల్లెలు ప్రగతి సాదించేనా (కవి గాయకులు : గోవిందుల జలపతి)



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 28

స్వార్థాన్ని సంకలో పెట్టుకొనిగ్రామస్వరాజ్యం అంటే ఎలా.ప్రత్యేక పాలనలో పల్లెలు ప్రగతి సాదించేనా. రాష్ట్రా ప్రభుత్వాలు వారి వారి స్వలాభాల కోసం పంచాయితీ ఎన్నికలు వాయిదా వేస్తూ పల్లెలలో అభివృద్ధి కుంటు పట్టిస్తున్నారు.గ్రామ పంచాయితీ పాలన పరిమితి ఐదు సంవత్సరాల లో సుమారు8నుండి10 నెలలు రాష్ట్రంలో వివిధ ఎన్నికలకు గాను ఎన్నికల కోడ్ రావడం. గతం లో 2సంవత్సరాలు కరోన తో పాలన కుంటు పడడం జరిగింది. ఇప్పటికే పల్లెలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి.రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం నెలకొన్నది. ప్రభుత్వం ఇచ్చిన 6గ్యారంటీలు ప్రజలకు ఇవ్వటానికి కసరత్తు చేపట్టున్నాము అని ప్రభుత్వం చెప్పుతున్నది. గ్రామమాలకు పాలక వర్గం లేకుంకుడా ప్రజలకు సంక్షేమ పతకాలు ఎలా అందుతాయి.పంచాయతీల కు పాలన అధికారులను నియమిస్తున్నారు. వారు మండల స్థాయి అదికారులు.మండలాలలోని వివిధ శాఖలలో ఉద్యోగుల కొరతతో ఆయా శాఖలలో పనులు నట్టనడకలో సాగుతున్నాయి. దానికి తోడు ఏ ఆఫీసరు ఎప్పుడు బదిలీ అవుతాడో తెలియంది. ఇన్ని సమస్యలలో ప్రత్యేక పాలన అధికారి పంచాయితీ భారం మోయగలుగుతాడా.పల్లెలు దేశ ప్రగతికి పట్టుకొమ్మలు అని ఉపన్యాసాలు ఇచ్చే పాలకులు. పల్లె ప్రగతిని మరిచి. వారివారి పార్టీల స్వలాభం కోసం ఎన్నికలు వాయిదా వేస్తూంన్నాయి పల్లె ఓట్ల ద్వారా గెలిచి పట్టాభిషేకులైన పాలకులు. ఢిల్లీ పట్టాభిషేకం కొరకు పల్లె మరియు గల్లీ అభివృద్ధిని తాకట్టు పెట్టడం. పాలకులకు అలవాటు ఐనది ఇది సరైనది కాదు.



## దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నాం

### -బిజెపి ఫ్లోర్ లీడర్ కరాడి శ్రీలత అనిల్ కుమార్

అబ్దుల్లాపూర్ మెట్, వార్త మిర్రర్:

దశలవారీగా అభివృద్ధి పనులు చేపట్టి తుర్కయంజాల్ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని బిజెపి ఫ్లోర్ లీడర్ కరాడి శ్రీలత అనిల్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని ఉమర్ ఖాన్ గూడ లో 23 లక్షల రూపాయలతో చేపట్టి న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ అభివృద్ధి చేస్తూ గ్రామ అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తున్నామని, పార్టీలకతీతంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ అభివృద్ధి కి పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్ల బాల్ రెడ్డి, తుల సుధాకర్ గౌడ్, నల్ల మల్లారెడ్డి, తూల వెంకటేష్ గౌడ్, సానం వెంకటేష్ గౌడ్, బండారు దానయ్య, ఓనమాల లక్ష్మారెడ్డి, తూల బాలు గౌడ్, గడ్డం వినయ్, నల్ల ధనుష్ రెడ్డి కాలనీవాసులు అలాగే మున్సిపల్ సిబ్బంది పంది మురళి, గడ్డం శేఖర్, యాదగిరి, బాలయ్య, జయమ్మ, కలమ్మ, మంజుల, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 28

రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన రుద్రవేణి నర్సయ్యకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సహకారంతో వచ్చిన 25500 రుపాయల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కును ఆదివారం ఎంపీటీసీ కొమ్ముల రాధ అదిరెడ్డి లబ్దిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు గంగాధర్, బుల్లెట్ రాజారెడ్డి, శ్రీనివాస్, నారాయణ రెడ్డి, బొడ్డం అంజిరెడ్డి, రాజారెడ్డి, కంటే విష్ణు, దువ్వక సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆరుట్ల లింగయ్య గారి రెండో వర్ధంతి



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 28

చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లింగారెడ్డిగూడెం ఒకటో వార్డులో ఆరుట్ల లింగయ్య గారి రెండవ వర్ధంతి సందర్భంగ కుటుంబ సభ్యులు నివాళు లర్పించడం జరిగింది. చౌటుప్పల్ మున్సిపాలిటీ లో స్వీపర్ పనిచేస్తూ ఉత్తమ సేవలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న వ్యక్తి మా నాన్న ఆరుట్ల లింగయ్య గారు భౌతికంగా దూరమైన తను చేసిన సేవలు గుర్తు చేసుకుంటూ ముందుకు పోతున్నాము అని వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు .అనంతరం అయాన్ష్ భార్గవ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చెరువుగట్టు దేవస్థానంలో అనాధలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..



## రహదారి సూచిక బోర్డు ఇలా.. పోయే దారి ఎలా

శంకర్‌పల్లి: జనవరి 28: (వార్త మిర్రర్ న్యూస్): శంకర్‌పల్లి మండల పరిధిలోని గండిపేట్ రహదారి వెంబడి వాహనదారులకు సూచికగా ఉపయోగపడాల్సిన రహదారి సూచిక బోర్డు విరిగి నేలన పడింది. రహదారి సూచిక బోర్డు ఏర్పాటుకు రోడ్లు, భవనాల శాఖ అధికారులు ప్రతి సంవత్సరం లక్షలు వెచ్చిస్తారు. కానీ వాటి నిర్వహణను సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో ఆశించిన మేరకు సత్ఫలితాలు రావడం లేదు. హైదరాబాద్ రోడ్లు, భవనాల శాఖ పర్యవేక్షణలో శంకర్‌పల్లి ప్రధాన చౌరస్తాలో ఏర్పాటు చేసిన రహదారి సూచిక బోర్డు పై వివరాలు తప్పుగా నమోదు చేయడంతో వాహనదారులు అయోమయంలో పడిపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సూచిక బోర్డులపై ఉన్న తప్పులను సరిచేయాలని, ప్రయాణికులు కోరుతున్నారు.



## బీసీలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి
## బీసీ సేన జాతీయ అధ్యక్షులు భర్క కృష్ణ యాదవ్
### శంకర్‌పల్లి మండల అధ్యక్షునిగా కావలి రవీందర్ నియామకం

శంకర్‌పల్లి: జనవరి 28: (వార్త మిర్రర్ న్యూస్): బీసీలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని, ఆర్థికంగా కానీ విద్యాపరంగా గాని అభివృద్ధి చెందాలని బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు భర్క కృష్ణ యాదవ్ అన్నారు. ఆదివారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో గల అతిథి గృహంలో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్‌పల్లి మండల బీసీ సేన అధ్యక్షునిగా సంకేపల్లి గ్రామానికి చెందిన కావలి రవీందర్ ని నియమించారు. భర్క కృష్ణ యాదవ్ మాట్లాడుతూ బీసీలు ఐక్యతగా ఉండి రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందడం నా ధ్యేయమని అన్నారు. మండల అధ్యక్షులు రవీందర్ మాట్లాడుతూ తన పైన నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు బీసీ సేన అధ్యక్షునికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే బీసీల సమస్యపై తనవంతుగా నిరంతరం పోరాటం చేస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్ ముదిరాజ్ ,శ్రీకాంత్ ముదిరాజ్, రాజేష్ గౌడ్, ప్రశాంత్, మౌనేష్, నరేష్,కుమార్, కన్న, సుధాకర్ గౌడ్,శంకర్ గౌడ్, శ్రీనివాస్, విక్రమ్, మల్లేష్, శ్రీకాంత్, కిషోర్, శ్రీశైలం గౌడ్, శంకర్ గౌడ్ పాల్గొన్నారు.

## ఇండియన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ గా డా.వీ.సురేష్ కుమార్ నియామకం



వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి జనవరి 28

తెలంగాణ గ్లోబల్ ఫౌండేషన్ ట్రస్ట్ (హైదరాబాద్ ) ఫౌండర్ ,చైర్మన్ డా.వీ.సురేష్ కుమార్ గారిని ఇండియన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఐ ఏచ్ ఆర్ సి తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ గా నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ అబ్దుల్ కరీమ్ నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నియామకపత్రం అందుకున్న డా.వీ.సురేష్ కుమార్ మాట్లాడుతూ న్యాయపరమైన ప్రజ సమస్యలపై త్రికరణశుద్ధితో పోరాటం చేస్తానన్నారు . ఈ అవకాశం కల్పించిన సయ్యద్ అబ్దుల్ కరీమ్ కి, శ్రేయాభిలాషులకు, మిత్రులకు, నిర్వాహక ులకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




## అలుపెరగని పరుగుల వీరుడికి సన్మాన సత్కారం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 28... ఉస్మాని విశ్వవిద్యాలయం వేదికగా స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎస్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు శాగంటి రాజేష్ అధ్యక్షతన ఫిట్ ఇండియా ఫౌండేషన్ రాష్ట్ర కన్వీనర్ సిహెచ్ స్వామి జూనియర్ టెలికాం ఆఫీసర్ బిఎస్ఎన్ఎల్ ఆఫీసర్ గా పనిచేస్తూప్రతి రోజు 5 కెఎమ్ పరుగులు తీస్తున్నాడు. (వర్షకాలం,వేసవికాలం,చలికాలం) అనే సంబంధం లేకుండా ఎక్కడికి వెళ్లినా అక్కడ పరుగు చెయ్యడమే ఆయన లక్ష్యంగా పెట్టుకున్నాడు.ప్రతి రోజు 5 కెఎమ్ పరుగు చేస్తూ ఆదివారం వరకు 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ వద్ద స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ మరియు ఫిట్ ఇండియా ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగింది .ఈ కార్యక్రమానికి మాజీ ఐపీఎస్ ఆఫీసర్ బిఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఆసియా క్రీడల మెడలిస్ట్ నందిని అగసారా స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ వర్కింగ్ ప్రసిడెంట్ నాగరాజు గౌడ్ వర్కింగ్ ప్రసిడెంట్ వినోద్ అధ్యక్షుడు మహేందర్ ప్రధాన కార్యదర్శి మట్టపల్లి సతీష్ గౌడ్ అధికార ప్రతినిధి జక్కుల వెంకటేష్ యాదవ్ ఓయూ ప్రసిడెంట్ గణేష్ భరత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ నల్గొండ ప్రసిడెంట్ చందన్ రెడ్డి నరేష్ మరియు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎంపీడీ చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు.

## 90 సంవత్సరాల బీసీల సమస్యకు పరిష్కార మార్గమే కుల గణన
### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
### ప్రకటనని ప్రజాస్వామ్యవాదులందరూ స్వాగతించాలి
### కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ కుల గణన రాష్ట్రంలో చేపట్టాలని ప్రకటన సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు.! 90 సంవత్సరాల బీసీల సమస్యకు పరిష్కార మార్గమే కుల గణన కార్యక్రమం అన్నారు బీసీల కుల గణన తో గుర్తింపుకు నోచుకోని ఎన్నో జాతులు వెలుగులోకి వస్తాయని బీసీలందరికీ అభివృద్ధి ఫలాలు అందుతాయని అన్నారు ఉప్పల లింగస్వామి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటనకు బీసీ నాయకులు ప్రజాస్వామ్య వాదులందరూ స్వాగతించాలని తెలిపారు త్వరలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో బీసీ కుల గణన కార్యక్రమాన్ని చేపట్టనున్నందుకు సంతోషంగా ఉందని తెలిపారు కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి




## నల్లగొండ డీఐఈఓను సస్పెండ్ చేయాలి
### ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జగన్, సైదా

మిర్యాలగూడ, జనవరి 28:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ డివిజన్ కేంద్రంలో నల్లగొండ జిల్లా జూనియర్ కళాశాల విద్యాధికారి నిర్లక్ష్యంపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.జగన్, సైదానాయక్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లా లో ఇంటర్ విద్యా వ్యవస్థను డీఐఈఓ పూర్తి గా ప్రభుత్వ జూనియర్ కళాశాల మూత పడడానికి కంకణం కట్టుకున్నారన్నారు. డీఐఈఓ మూడు సంవత్సరాల కాలంలో జిల్లాలోని ప్రభుత్వ కళాశాలలో సమస్యలు మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుచున్నవని ఎక్కడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏదైనా సమస్య బహిర్గతం అవుతుంది .ఆ సమస్యపై విచారణతో బహిర్గతం అవుతుందన్నారు. వారిపై ఏ యాక్షన్ తీసుకున్నారనేది మాత్రం ఎవరికీ తెలియదని ఇది నల్లగొండ జిల్లా డీఐఈఓ నైజమన్నారు. జిల్లా లో దొంగ సర్టిఫికెట్లతో అనేకమంది ఉద్యోగులు రెగ్యులర్ అయ్యి విధులు నిర్వహిస్తున్నా వారి పైన ఏ చర్యలు లేవు. దీనివల్ల నిజమైన సర్టిఫికెట్లు ఉన్నవారు బదనామవుతున్నారు. ఎంతో గొప్ప చదువులు చదివిన నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుందన్నారు. అనేక ప్రభుత్వ కళాశాలలో జరుగుతున్న తగాదాలకు డీఐఈఓనే కారణమన్నారు.చిన్న సమస్య ప్రారంభంలోనే పరిష్కరించక దానిని పెంచి తన స్వలాభం కోసం ఉపయోగించుకోవడం వల్ల నేడు జిల్లాలో ఒక ప్రిన్సిపాల్ సస్పెండ్ అయ్యారని, ఎనిమిది కళాశాలలో లెక్చరర్లు పైన ప్రిన్సిపాల్ ల పైన బోర్డులో ఫిర్యాదులు చేయబడి ఉన్నాయన్నారు. అతను బాధ్యతలు చేపట్టిన తర్వాత ఏటేటా ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థుల సంఖ్య పూర్తిగా పడిపోయిందన్నారు. అవసరం లేని చోట ఖాళీలకు అనుమతి రాయడం, ఏ సౌకర్యాలు లేని కనీస విద్యార్థులు లేని ఎన్నో కాలేజీలకు అనుమతినిస్తున్నాడన్నారు. గృహంలో కాలేజీ నడపొద్దని ఉన్నా బహిరంగంగా అనుమతినిస్తున్నాడన్నారు. కొన్ని కాలేజీల వాళ్లు డిఐఈఓకీ ప్రతి విద్యార్థికి ఇంత అని లెక్కగట్టి తీసుకుంటున్నాడన్నారు. పరీక్షల సమయంలో ఒకే సెంటర్ కు ఒకే లెక్చరర్ ను వరసగా డ్యూటీలు వేస్తున్నాడు. తనకు కావలసిన వారికీ ఓ చోట, గిట్టని వారికి మరొక చోట డ్యూటీలు వేస్తున్నాడన్నారు. ప్రాక్టికల్ పరీక్షలలో అనేక కాలేజీలలో ల్యాబ్స్ లేకున్నా, ప్రాక్టికల్స్ చేయించకున్నా వారి వద్ద లంచాలు పుచ్చుకొని వదిలేస్తున్నాడన్నారు. కేవలం నామమాత్రంగా తిరుగుతూ తన స్వలాభం కోసం మాత్రమే ఉద్యోగాన్ని ఉపయోగించుకుంటూ జిల్లా ఇంటర్ విద్యా వ్యవస్థను అభాసు పాలు చేసే విధంగా వ్యవహరిస్తున్నాడని అతన్ని వెంటనే విధుల నుంచి తొలగించి సమగ్ర విచారణ చేస్తే మేము ఆ విచారణలో నిజాలను అందిస్తామన్నారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వదుద్, బిందు, కళ్యాణ్, రిహాన్ పాల్గొన్నారు



## బంజారా ఉద్యోగుల డైరీ, క్యాలెండర్లు ఆవిష్కరించిన ఎమ్మెల్యేలు బి ఎల్ ఆర్, జయవీరరెడ్డి

మిర్యాలగూడ, జనవరి 28:-( వార్త మిర్రర్)బంజారా సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా బంజారా అఫీషియల్ క్యాలెండర్ డైరీ తయారు చేయబడిందని మిర్యాలగూడ, నాగార్జునసాగర్ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జయవీర్రెడ్డిలు అన్నారు. ఆదివారం మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బంజారా ఉద్యోగుల సంఘం డైరీ, క్యాలెండర్లను వారు ఆవిష్కరించి మాట్లాడుతూ బంజారా పండుగలు, గోత్రనామాలను ప్రచురించడంతోపాటు బంజారాలు పూజించే సంత్ సేవలాల్ మహారాజ్ చిత్రపటాన్ని క్యాలెండర్ డైరీలో ప్రత్యేకంగా పొందుపరచాలని చెప్పారు. ప్రత్యేకంగా క్యాలెండర్ డైరీ తయారుచేసిన బంజారా ఉద్యోగ సంఘ నాయకులను వారు అభినందించారు. కార్యక్రమంలో నల్గొండ డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ రాష్ట్ర నాయకులు దీరావత్ స్కైలాబ్ నాయక్, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథనాయక్, గోపి నాయక్, సబ్ ఇన్స్పెక్టర్లు శ్రీను నాయక్, శ్రీనివాస్ నాయక్, సైదా నాయక్, విజయ్ నాయక్ తిరుపతి నాయక్,రవినాయక్, పార్వతీచౌహాన్, ధర్మానాయక్,నానిక్య నాయక్, మక్ల నాయక్, సేట్యనాయక్, శంకర్నాయక్, రామ్ సింగ్ నాయక్, సిద్దునాయక్, వెంకటేష్, శ్రీనివాస్, శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పర్యటన వివరాలు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 28 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నేటి (తేదీ:29-01-2024 సోమ వారం)(1)ఉదయం 8 గంటలకు యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలో రజక భవనం ప్రారంభోత్సవం.(2)ఉదయం 9:00 గంటలకు రాజాపేట మండలం దూది వెంకటాపురం గ్రామంలో గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవంలో పాల్గొంటారు.(3)ఉదయం 10:30 నిమిషాలకు మోటాకొండూరు మండలం మాటూర్ గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవం.(4)మధ్యాహ్నం 12 గంటలకు గుండాల మండలం మాసాన్పల్లి గ్రామంలో పి హెచ్ సి సెంటర్,సిసి రోడ్ శంకుస్థాపన.(5)మధ్యాహ్నం 2.00 గంటలకు ఆత్మకూరు(ఎం) మండలం రాఘవాపురం గ్రామం గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవం.(6)సాయంత్రం 3.00 గంటలకు ఆత్మకూరు(ఎం) మండలం కూరెళ్ళ గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవం.(7)సాయంత్రం 4.00 గంటలకు తుక్కాపురం గ్రామంలో స్కూల్ కాంపౌండ్ వాల్ ప్రారంభోత్సవం.(8)సాయంత్రం 5.00 గంటలకు ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో డైనింగ్ హాల్ ప్రారంభోత్సవం ఉంటుంది అని ఎమ్మెల్యే అనుచరులు అందే ఆఖిల్ పత్రికలకు తెలిపారు.తదుపరి వివరాలు పర్యటన అనంతరం

## పలు అభివృద్ధి పనులకు శ్రీకారం
### చుట్టనున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 28 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలో నేడు (తేదీ:29/01/2024 సోమవారం రోజు)సాయంత్రం 05:00 గం.లకు ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గతంలో సర్పంచ్ నగేష్ కోరిక మేరకు అప్పుడు ఎంపీగా ఉన్న ప్రస్తుత రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశానుసారం జడ్పీటీసీ కోడిత్యాల నరేందర్ గుప్తా నిధుల సహకారంతో నిర్మితం అయిన విద్యార్థుల "డైనింగ్ హాల్ ప్రారంభోత్సవం" మరియు ప్రధాన గేటు నుండి పాఠశాల స్టేజి/వేదిక వరకు సీసీ రోడ్డు నిర్మాణంకు శంకుస్థాపన కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య చేతుల మీదుగా నిర్వహించడం జరుగుతుంది.కావునా గ్రామ ప్రజా ప్రతినిధులు, పాలక మండలి సభ్యులు, అఖిల పక్ష నాయకులు, పాఠశాల యాజమాన్యం పాల్గొనవలసిందిగా కోరుతున్నాము అని గ్రామ పంచాయతీ పాలక మండలి మరియు మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.



## తెలంగాణ రాష్ట్ర ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో అన్ని రంగాల్లో అందించిన
### విశిష్ట సేవలకు సన్మానం అందుకున్న ప్రతికంఠం పూర్ణచందర్ రాజు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 28 :

ఆదివారం రోజు హైదరాబాదులోని రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా నుండి అన్నిరంగాలలో విశిష్ట సేవలందించిన ఆత్మకూరు(ఎం) మండల కేంద్రానికి చెందిన మాజీ జెడ్పీటిసి ప్రతికంఠం పూర్ణచందర్ రాజును ఎంపిక చేసి సన్మానం చేసారు .పూర్ణచందర్ రాజు జెడ్పీటీసీ, సర్పంచ్, సింగిల్ విండో చైర్మన్ గా రాజకీయ రంగమే కాకుండా విద్యారంగంలో, క్రీడా రంగంలో, సాంస్కృతిక కార్యక్రమాలలో , టీఎన్జీవో తాలుకా అధ్యక్షులుగా, సోషల్ వర్కర్ గా, లయన్స్ క్లబ్ అధ్యక్షుడుగా, ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ గా విశిష్ట సేవలందించారని వక్తలు కొనియాడారు.ఈ సందర్భంగా పూర్ణచందర్ రాజు మాట్లాడుతూ జిల్లాస్థాయిలో ఎంపికకు కృషిచేసిన జిల్లా అధ్యక్షుడు శెట్టి బాలయ్య, ప్రధాన కార్యదర్శి వెంకటేశంలకు మిగతా సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు నర్సింహారావు, మాజీ ఎంఎల్సీ సుధాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, మల్లారెడ్డి,ఆత్మకూరు(ఎం)మండల మాజీ ఎంపిపి ప్రతికంఠం హేమలత రాజు తదితరులు పాల్గొన్నారు.

## నామకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 28

రాయికల్ మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన కొమురెల్లి రవి, తన్మయ కుమార్తె నామకరణ మహోత్సవ కార్యక్రమానికి దేవి శ్రీ గార్డెన్స్ జగిత్యాల పట్టణం లో హాజరై చిన్నారిని ఆశీర్వదించి,వారి కుటుంబ సభ్యులకు శుభా కాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .ఈ కార్యక్రమంలో కిష్టం పెట్,జగిత్యాల నాయకులు చిలుక శ్రీనివాస్, జాన గంగాధర్, జోగినిపల్లి తిరుపతి గౌడ్, చల్ల భూషణం గౌడ్, కచ్చ కాయల శేఖర్, చాంద్ పాషా, చల్ల సురేష్, మారంపల్లి గంగారెడ్డి, గాజంకి వెంకటేష్, ఆడెపు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## కులగణనతో అట్టడుగు వర్గాల అవకాశాలు విస్తృతమవ్వాలి - దాసు సురేశ్

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి...



కులగణనకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అందుకు అవసరమైన విధివిధానాలను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించడానికి తాము అభినందిస్తున్నామని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు..తెలంగాణ ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళికతో కాల పరిమితితో కూడిన కులగణన ప్రక్రియను చేపట్టి ఫలితాలను ప్రభుత్వ విధానాల రూపకల్పనలో, సామాజిక న్యాయం సిద్ధించేలా వినియోగించాలన్నారు.. కులగణన ఫలితాలు బడ్జెట్ కేటాయింపు, విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో ప్రతిబింబించాలని ఆకాంక్షించారు.. మొదట 2014లో అప్పటి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే శాస్త్రీయంగా లేకపోవడం, అట్టి వివరాలు ప్రజలకు అందుబాటులోకి తీసుకురాకపోవడం ప్రజాధనాన్ని దుర్వినియోగ పరచడమేనని దుయ్యబడ్డారు.. దేశ జనాభా లెక్కలు 2021 లోనే జరగాల్సి ఉన్నా వివిధ కారణాలతో ఈ ప్రక్రియ ముందుకు సాగకపోవడంతో రిజర్వేషన్ల పరంగా బీసీలకు తీవ్రంగా నష్టం వాటిల్లుతుందన్నారు.. దేశ జనాభా లెక్కలకు 4100 కోట్లు ఖర్చు అవుతున్న విషయాన్ని, కులగణనను ఇప్పటికే బీహార్ కర్ణాటక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ప్రారంభించినట్టుగా తెలిపారు..కులగణన జరిగేలోపే నూతన బీసీ, ఎస్సి, ఎస్టీ మైనార్టీ కమిషన్లను నియమించి కులగణన ప్రక్రియను పారదర్శకంగా జరిగేలా చూడాలన్నారు. రిజర్వేషన్లు 50% మించరాదన్న సుప్రీంకోర్టు తీర్పును కౌంటర్ చేసే విధంగా అవసరమైన అన్ని అంశాలను మేలవించి కులగణనను గావించి జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలన్నారు.. రాష్ట్రంలో దేశంలో కులగణన “ఆవశ్యకత–ప్రయోజనాలు” అనే అంశంపై త్వరలోనే మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించి ప్రస్తుత వ్యవస్థలో అవకాశాల పరంగా బలహీన వర్గాలకు జరుగుతున్న నష్టాన్ని సంఖ్యాపరంగా ప్రజలకు చేరువ చేస్తామన్నారు.కేంద్ర ప్రభుత్వం కూడా కులగణనకు అనుకూలించేలా రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ తీర్మానాన్ని గావించి నివేదికను కేంద్రానికి పంపాలన్నారు.



## స్నేహితురాలికి ఆర్థిక సహాయం అందజేసిన పదవ తరగతి స్నేహితులు

ఆత్మకూర్ (ఎం)వార్త మిర్రర్ జనవరి 28 :


యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన చేనేత కార్మికులు గుర్రం తులసిరాములు అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. వారి కుటుంబానికి 2007–2008 పదవ తరగతి తన రెండవ కూతురు స్వప్న స్నేహితులు 20,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతి గౌసియా మమతా స్వాతి మానస మంగమ్మ పద్మ శ్రావణి మహేశ్వరి రజిత మహేశ్వరి మహిపాల్ నరేష్ రంజిత్ రమేష్ శివ మత్స్యగిరి నరేందర్ రెడ్డి నర్సిరెడ్డి మహేష్ నరేష్ ఉమేష్ రెడ్డి లింగస్వామి మహేష్ సద్దా హుస్సేన్ శేఖర్ శివకుమార్ మధుసూదన్ రెడ్డి శేఖర్ మేకల మహేష్ పురుషోత్తం మేడి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## జనతా టివి క్యాలెండర్ ఆవిష్కరించిన టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 28 :

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీలోని వివేరా హెూటల్లో ఆదివారం రోజు జనతా టీవీ 2024 క్యాలెండర్ ని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా పనిచేస్తున్న దమ్మున్న ఛానల్ జనతా టీవీ అని అన్నారు. అనంతరం జనతా టీవీ యాజమాన్యానికి మరియు రిపోర్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘవాపురం ఎంపీటీసీ ఆరే ప్రశాంత్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ గౌడ్ మురళి, సాయిబాబా, జనతా టీవీ స్టాఫ్ రిపోర్టర్ మొహమ్మద్ షానూర్, రిపోర్టర్ లు గోపరాజు వెంకన్న పాషా, రషీద్, శ్రీనివాస్, పాల్గొన్నారు




## శివాజీ విగ్రహా ప్రతిష్ఠాపనకు విరాళాల సేకరణ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 28 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో శివాజీ యూత్ అధ్వర్యంలో ఏర్పాటు చేయబోతున్న శివాజీ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి మాజీ ఆలేరు శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ 50,116/– రూ,,లుబీపీఈటీ సోలిపురం వెంకట్ రెడ్డి 20,116/– రూ,,లుబీమాతృ సేవ సంస్థ అద్యక్షులు కందారపు శ్రీశైలం మల్లన్న కురుమ 10,116/– రూ,, లు విరాళంగా రాయడం జరిగింది.ఈ కార్యక్రమంలో శివాజీ యువజన మండలి అధ్యక్షులు కోరే మల్లేష్ ప్రధానకార్యదర్శి మజ్జిగ నరేష్ యూత్ సభ్యులు దిగౌజు శ్రీనివాసచారీ, మొలుగూరి రాజు, పైళ్ళ రాజు, పంజాల మహేష్,తొండల అనిల్, పంజాల రాజు,లోడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుడు చిప్పల రవి కుటుంబ సభ్యులను పరామర్శించి10,000/-ఆర్థిక సహాయం చేసిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 28 :

యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం రామలింగంపల్లి గ్రామంలో చిప్పల పోచయ్య కుమారుడు చిప్పల రవి ఆదివారం రోజు మరణించినందున వారిని మాజీ ప్రభుత్వ విప్పు ఆలేరు మాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించి 10000/– రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుధాగాని హరిశంకర్ గౌడ్ స్థానిక ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి స్థానిక ఎంపిటిసి ఏర్వ హేమంత్ రెడ్డి సోలిపేట సర్పంచ్ పూడూరి నవీన్ గౌడ్ బొమ్మలరామారం ఉప సర్పంచ్ జూపల్లి భరత్ మానుక రాజు యాదవ్ రామలింగంపల్లి గ్రామ శాఖ సల్ల రవి నేమురి అనిల్ గౌడ్ పాల్గొన్నారు.



## సూర్య ఫంక్షన్ హాల్లో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మన్నె శ్రీధర్ కూతురుకి, కుమారుడికి నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 28 : యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం, రంగపూర్ చౌరస్తాలోని సూర్య పంక్షన్ హాల్ లో ఆత్మీయులు, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మన్నె శ్రీధర్ (మర్యాల గ్రామానికి చెందిన) కుమార్తె ప్రణావి,కుమారుడు వివేకానందలకు నూతన పట్టువస్త్రాలంకారణ మహెూత్సవ కార్యక్రమాన్నికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్ రెడ్డి మరియు ఆత్మీయులు, కుటుంబ సభ్యులతో కలిసి హజరై, చిన్నారులను అశిర్వాదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్.




## గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారుల కసరత్తు పూర్తి చేసిన జిల్లా యంత్రాంగం

### ఎంబీ రికార్డులు ఉంటేనే బిల్లులు చెల్లిస్తామంటున్న అధికారులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

సర్పంచ్‌ల పదవీ కాలం ఈ నెలాఖరుతో ముగియనున్న నేపథ్యంలో గ్రామ పంచాయతీల్లో స్పెషల్ ఆఫీసర్ల పాలన అమలులోకి రానున్నది. పంచాయతీ ఎన్నికలు 2019 జనవరిలో జరిగిన విషయం తెలిసిందే. వీరి పదవీ కాలం ఈ నెలాఖరుతో ముగుస్తున్నప్పటికీ తిరిగి ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదని తెలుస్తున్నది. ఉన్నతాధికారుల మౌఖిక ఆదేశాల మేరకు పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్ల నియామకాలకు జిల్లా యంత్రాంగం కసరత్తు పూర్తిచేసింది. పంచాయతీలవారీగా స్పెషల్ ఆఫీసర్ల జాబితాను సిద్ధం చేసింది. ప్రభుత్వం అడిగిందే తడువుగా జాబితాను పంపించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తున్నది.“ఎంబీ రికార్డులుంటేనే చెల్లింపులు”జిల్లాలోని గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు తమ పదవీ కాలంలో చేపట్టిన బిల్లుల చెల్లింపులకు కచ్చితంగా ఎంబీ రికార్డులు ఉండాల్సిందేనని పంచాయతీ అధికారులు స్పష్టం చేస్తున్నారు. పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం, ఉపాధి హామీ, ఎస్ఎఫ్‌సీ, జనరల్ ఫండ్ ద్వారా నిధులు మంజూరయ్యాయి. వీటి ద్వారా గ్రామ పంచాయతీల్లో వివిధ పనులను చేపట్టడం జరిగింది. ఆయా పనుట్ల చాలావాటికి బిల్లులు చెల్లింపులు జరగలేదు. పదవీ కాలం ముగుస్తున్నా చేసిన బిల్లులు రాకపోవడంతో సర్పంచ్‌లు ఆందోళన పంచాయతీలలో పూర్తిచేసిన పనులకు సంబంధించి ఈనెలాఖరులోగా ఎంబీరికార్డులు, గ్రామ పంచాయతీ తీర్మానాలు, స్టాక్ రిజిస్టర్ ఉంటే బిల్లులు చెల్లింపులో ఎలాంటి ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు.



## మిర్యాలగూడ రూరల్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన గోపతి సతీష్

మిర్యాలగూడ, జనవరి 28, ( వార్త మిర్రర్)

మిర్యాలగూడ రూరల్ ఎస్సైగా గోపతి సతీష్ ఆదివారం బాధ్యతల స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ ఎస్సైగా పని చేసిన నరసింహులు బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో సతీష్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. 2020 బ్యాచ్ కి చెందిన సతీష్ హైదరాబాద్, సూర్యాపేట ఎస్పీ కార్యాలయంలో ఐటీ సెల్ లో పనిచేస్తూ బదిలీపై మిర్యాలగూడ రూరల్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సహకారంతో మిర్యాలగూడ మండలంలో శాంతిభద్రతలు కాపాడేందుకు కృషి చేస్తానని అన్నారు. అక్రమాలను కట్టడి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది ఉన్నారు.



## డిండి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్

డిండి జనవరి 28 వార్త మిర్రర్ దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి కోసం తన అహర్నిశలు కృషి చేస్తానని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు.ఆదివారం నాడు డిండి మండలంలోని వివిధ గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ట్రైబల్ వెల్ఫేర్ నుండి మంజూరైన నిధులతో మూడు కోట్ల 50 లక్షల రూపాయలతో కందుకూరు బి డబ్ల్యు రోడ్డు నుండి శాంతి గూడెం వరకు బీటీ రోడ్డు నిర్మాణం, ఎస్ డి ఎఫ్ నిధుల నుండి 20 లక్షల రూపాయలతో వావిల్ కోల్, రుద్రాయిగూడెం, వడ్డెరగూడెం, సీసీ రోడ్డు పనుల కు శంకుస్థాపన, ఎస్టి ఎస్డిఎఫ్ నిధుల నుండి 3 ,78 కోట్ల రూపాయలతో గదారాల్ తండా నుండి చెరుకుపల్లి పిడబ్ల్యు రోడ్డు వరకు బిటి రోడ్డు నిర్మాణం, ప్రతాప్ నగర్ లో 20 లక్షల రూపాయలతో గ్రామపంచాయతీ భవనం, 15 లక్షల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణం, ఖానాపూర్ లో 20 లక్షల రూపాయలతో సిసి రోడ్ నిర్మాణం, టీ.గౌరారం లో 5 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణం, 20 లక్షల రూపాయలతో గ్రామపంచాయతీ భవనం పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగవరం సునీత, ఎంపీడీవో ఎస్ డి డానియల్, ఏఈ వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు, సర్పంచులు ఇందిరా భాస్కర్ రెడ్డి, ఏమిరెడ్డి వెంకట్ రెడ్డి, దొంతినేని నాగేష్ రావు, దొంతినేని దామోదర్ రావు, జర్పుల లక్ష్మి తిరుపతి, ఆంజనేయులు, పాత్లావత్ రాజ్ కుమార్, ఎంపీటీసీలు యాసాని హనుమంత రెడ్డి,తుం శేఖర్ రెడ్డి, శ్రీలత, నాయకులు దొంతినేని యాదగిరిరావు, రామ్ కిరణ్,పల్లా ప్రభాకర్ రెడ్డి, బద్దెల శ్రీను, నల్లవెల్లి దామోదర్ రెడ్డి, సిపిఐ నాయకులు తుం బుచ్చిరెడ్డి, బొడ్డుపల్లి వెంకటరమణ, ఎస్.కనకాచారి, విజేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, లక్ పతి, లట్టుపల్లి శేఖర్ రెడ్డి, రేఖ్య నాయక్, పాల్గొన్నారు,

## కూరెళ్ళ గ్రామంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రీడోత్సవాలులి “2024 ఫిబ్రవరి 01 నుండి 2024 ఫిబ్రవరి 08వరకు”

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 28 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రీడోత్సవాలు అంబేద్కర్ యూత్ క్రికెట్ టోర్నమెంట్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 01– 2024 నుండి ఫిబ్రవరి 08 – 2024 వరకు నిర్వహిస్తున్నామని అన్నారు. క్రీడల్లో పాల్గొను జట్లకు ఎంట్రీ ఫీజు రూ,, లు1000/–లు క్రీడల్లో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి 25,000/–లు మరియు షీల్డ్, ద్వితీయ బహుమతి 15’000/–లు మరియు షీల్డ్ మ్యాన్ ఆఫ్ ది సీరీస్ కు 5000/–లు,బెస్ట్ బ్యాట్స్ మెన్ మరియు బెస్ట్ బౌలర్ కి1016/–లు ప్రైజ్ మనీ అందించబడుతుంది. ఈ క్రీడల్లో పాల్గొను జట్లకు నియమనిబంధనలకు అనుగుణంగా పాల్గొనవలసి ఉంటుంది.



## జర్నలిస్టుల సంక్షేమానికై నిరంతర కృష: నూతన అధ్యక్షుడు గొడిశాల చంద్రం

### -“సత్యమేవ జయతే” ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

### - ప్రధానకార్యదర్శిగా తోకల శంకర్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,జనవరి 02(వార్త మిర్రర్): సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ (రి.నెం. 65/2022) నూతన కమిటీని కరకగూడెం మండలం రాళ్ళవాగు వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సామాజిక కార్యకర్త, ప్రముఖ న్యాయవాది కర్నె రవి,పినపాక ఎంపీటీసీ చింతపంటి సత్యం హాజరయ్యారు. గౌరవాధ్యక్షులుగా కొంపెల్లి సంతోష్ ,అధ్యక్షులుగా గొడిశాల చంద్రం, ఉపాధ్యక్షులుగ యోగి, ప్రధాన కార్యదర్శిగా తోకల శంకర్,సహాయ కార్యదర్శిగా కొంపెల్లి నాగేష్,కోశాధికారిగా అండెం యాకన్న , గౌరవ సలహాదారుగా కొంపెల్లి మల్లేష్ లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గొడిశాల చంద్రం మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ సభ్యుల సంక్షేమానికి నిరంతరం పోరాటం చేస్తామని జర్నలిస్టుల సంక్షేమానికై ప్రభుత్వం ప్రకటించిన హామీల సాధనకై పోరాటం చేసే విధంగా ప్రయత్నిస్తామని, అధికారులతో కలిసి ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు నిట్టా వెంకటేశ్వర్లు, కన్నె రమేష్, గుమాసు వెంకటేశ్వర్లు, బోడ లక్ష్మణ్ రావ్, మహమ్మద్ రియాజ్, దొడ్డా శ్రీనివాస్ రావ్, కోటి, రాజశేఖర్, న్యాయవాది నాగార్జున రెడ్డి లు పాల్గొన్నారు.ఎన్నికైన నూతన కార్యవర్గం నకు పలువురు ప్రముఖులు, అధికారులు, రాజకీయ నాయకులు అభినందనలు తెలిపారు.



## తూకంలో తేడా కనబడితే కఠిన చర్యలు: కే మనోహర్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జనవరి 28(వార్త మిర్రర్): వ్యాపారులు తూకాలలో మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవని జిల్లా తూనికలు కొలతలు శాఖ అధికారి కే మనోహర్ తెలిపారు. అదివారంకొత్తగూడెం వారాంతపు సంతలో జిల్లా తూనికలు కొలతల శాఖ అధికారి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి చికెన్, మటన్, చేపల విక్రయాల తూకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వస్తువు తూకంలో వినియోగదారులు నిశితంగా పరిశీలించాలని చెప్పారు. వస్తువు బరువు సరియైన విధంగా తూకం ఉన్నదో లేదో వినియోగదారులు పరిశీలించుకోవాలని చెప్పారు. తూకం తక్కువున్నట్లు గమనించిన ఆయన వ్యాపారుల నుండి వినియోగదారులకు సరైన తూకం ఇప్పించామని చెప్పారు. వినియోగదారులు తూకాలలో మోసపోవద్దని వస్తువు కొనుగోలులో పాటించాల్సిన జాగ్రత్తలపై ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించారు. వ్యాపారస్తులు ఉపయోగించే తూనికలు కొలతల పరికరాలకు సకాలంలో ముద్ర వేయించుకొని లైసెన్స్ తీసుకోవాలని చెప్పారు. వ్యాపారస్తులపై 5 కేసులు నమోదు చేసి, 12 వేల రూపాయలు రాజి (కామ్ పౌండింగ్ ఫీజు) రుసుము విధించినట్లు ఆయన పేర్కొన్నారు.




## టాటా పంచ్ ఈవీ వచ్చేసింది

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: వాహన తయారీ సంస్థ టాటా మోటార్స్ పంచ్ ఎలక్ట్రిక్‌ను భారత మార్కెట్లో ప్రవేశపెట్టింది. ఎక్స్‌షోరూం ధర రూ.10.99 లక్షలతో మొదలై రూ.14.49 లక్షల వరకు ఉంది. గంటకు 100 కిలోమీటర్ల వేగాన్ని 9.5 సెకన్లలో చేరుకుంటుంది. రెండు బ్యాటరీ ప్యాక్ ఆప్షన్స్‌తో లభిస్తుంది. ఒకసారి చార్జింగ్‌తో 25 కిలోవాట్ అవర్ బ్యాటరీతో 315 కిలోమీటర్లు, 35 కిలోవాట్ అవర్ బ్యాటరీతో 421 కిలోమీటర్లు ప్రయాణిస్తుందని కంపెనీ వెల్లడించింది. 190 ఎన్ఎం టార్క్‌తో 120 బీహెచ్‌పీ, అలాగే 114 ఎన్ఎం టార్క్‌తో 80 బీహెచ్‌పీ వర్షన్స్‌లో తయారైంది. 6 ఎయిర్‌బ్యాగ్స్, 360 డిగ్రీ కెమెరా, ఏబీఎస్, ఈఎస్‌సీ, ఈఎస్‌పీ, క్రూజ్ కంట్రోల్, 360 లీటర్ల బూట్ స్పేస్ వంటి హంగులు ఉన్నాయి. ఎనిమిదేళ్లు లేదా 1,60,000 కిలోమీటర్ల వరకు వ్యారంటీ ఉంది. డెలివరీలు జనవరి 22 నుంచి ప్రారంభం.

## క్షణాల్లో రోడ్డు వేసేస్తుంది..

### ఆనంద్ మహీంద్రా

ఆనంద్ మహీంద్రా ఇటీవల తన ఎక్స్ (ట్విటర్) ఖాతా ద్వారా ఓ ఆసక్తికరమైన



వీడియో షేర్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట్లో తెగ వైరల్ అవుతోంది. దీనికి సంబంధించిన వివరాలు ఈ కథనంలో వివరంగా తెలుసుకుందాం. రోడ్లు లేని మారుమూల ప్రాంతాల్లో కూడా నిమిషాల్లో రోడ్డు వేయడానికి రూపొంచిన రోడ్‌వే కిట్ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీంతో ప్రకృతి విపత్తులు, అత్యవసర సమయాల్లో సులభంగా రోడ్డుని ఏర్పాటు చేసుకోవచ్చు, వాటి ద్వారా సహాయక చర్యల కోసం వాహనాలను, పరికరాలను సులభంగా రవాణా చేయవచ్చని ఆనంద్ మహీంద్రా అన్నారు.వీడియో షేర్ చేస్తూ ఇది ఎంతో అద్భుతంగా ఉంది, కఠినమైన భూభాగాల్లో సైన్యం సులభంగా ముందుకు వెళ్ళడానికి తాత్కాలిక రోడ్డుని ఏర్పాటు చేసుకోవచ్చని అభిప్రాయపడ్డారు. వీడియోలో గమనించనట్లయితే.. రోడ్‌వే కిట్ మార్ష్‌ల్యాండ్, మంచు, ఇసుక, రివర్ ఫోర్డింగ్ వంటి ప్రాంతాల్లో కూడా సులభంగా తాత్కాలిక రోడ్డుని నిర్మించగలదు. అవసరం తీరిన తరువాత దీనిని మళ్ళీ చుట్టి తీసుకెళ్లిపోవచ్చు. నెట్టింట్లో ఈ వీడియో తెగ వైరల్ అవుతోంది. వేలమంది వీక్షించిన ఈ వీడియోపై కొందరు నెటిజన్లు తమదైన రీతిలో కామెంట్స్ కూడా చేస్తున్నారు.

## లంబోర్గిని సూపర్ సేల్స్


### 2023లో 10,000పైగా కార్ల విక్రయం

లగ్జరీ స్పోర్ట్స్ కార్ తయారీ కంపెనీ లంబోర్గిని చరిత్రలోనే తొలిసారిగా ఒక క్యాలెండర్ సంవత్సరం 2023లో ఏకంగా 10,000కు పైగా యూనిట్లను విక్రయించి సరికొత్త రికార్డు నెలకొల్పింది. 2023లో లంబోర్గిని పది శాతం వృద్ధితో 10,112 కార్లను విక్రయించింది. ఇటాలియన్ లగ్జరీ కార్ బ్రాండ్ 2023లో 60వ వార్షికోత్సవ వేడుకలను కూడా జరుపుకోవడం విశేషం. రికార్డు స్థాయిలో లంబోర్గిని కార్లు సేల్ అవగా యూరప్ నుంచే అధిక సంఖ్యలో కార్ల విక్రయం నమోదైంది. యూరప్, మధ్యప్రాచ్యం, ఆఫ్రికా (ఈఎంఈఏ) ప్రాంతం నుంచి 3987 యూనిట్లు, అమెరికా నుంచి 3465 యూనిట్లు సేల్ అయ్యాయి. ఆసియా పసిఫిక్ ప్రాంతం నుంచి 2660 యూనిట్లను విక్రయించారు. ఇక ఈఎంఈఏ ప్రాంతం లంబోర్గిని వాహన విక్రయాల్లో 14 శాతం వృద్ధి సాధించగా, అమెరికాలో 9 శాతం, ఆసియా పసిఫిక్ ప్రాంతం నుంచి 4 శాతం వార్షిక వృద్ధి నమోదైంది. ఇక దేశాల వారీగా చూస్తే 3000 కార్ల విక్రయాలతో అమెరికా టాప్ మార్కెట్‌గా నిలిచింది. జర్మనీలో 961 కార్లు, చైనా నుంచి 845 కార్లు, బ్రిటన్‌లో 801 కార్లు, జపాన్ 660 కార్లు, ఇటలీ 409 కార్లు, కెనడా 357 కార్లు, ఆస్ట్రేలియా 236 కార్లు, ఫ్రాన్స్ 255 కార్లు, స్విట్జర్లాండ్ 211 కార్లు విక్రయించగా తైవాన్‌లో 131 కార్లు, భారత్‌లో 103 లంబోర్గిని కార్ల విక్రయాలు నమోదయ్యాయి.

# మెరికాకు ఎల్రక్టానిక్స్ ఎగుమతులు రెండు రెట్లు

## 2023 జనవరి- సెప్టెంబర్ గణాంకాలు విడుదల

## రూ.6.6 బిలియన్ డాలర్లు




న్యూఢిల్లీ: భారత్ నుండి అమెరికాకు ఎల్రక్టానిక్స్ ఎగుమతులు 2023 జనవరి%--%సెప్టెంబర్ మధ్య వార్షిక ప్రాతిపదికన రెండు రెట్లు పెరిగి 6.6 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఇండస్ట్రీ బాడీ- ఐసీఈఏ (ఇండియన్ సెల్యులర్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్) తెలిపింది. 6.6 బిలియన్ డాలర్ల విలువైన ఎగుమతులు భారత్ నుంచి ఆల్ టైమ్ గరిష్ట స్థాయని ఐసీఈఏ చైర్మన్ మహీంద్రూ తెలిపారు. ఆయన తెలిపిన సమచారం ప్రకారం, చైనా నుండి అమెరికా మార్కెట్లోకి దిగుమతి అయ్యే ఎల్రక్టానిక్స్ ప్రొడక్టుల వాటా తగ్గింది. ఇటీవలి గణాంకాల ప్రకారం, భారతదేశ ఎల్రక్టానిక్స్ ఎగుమతుల్లో చెప్పుకోదగ్గ పెరుగుదల నమోదయ్యింది. 2021-22 జనవరి-%సెప్టెంబర్ మధ్య అమెరికాకు భారత్ ఎల్రక్టానిక్స్ ఎగుమతుల విలువ 2.6 బిలియన్ డాలర్లు. 2022-23 ఇదే కాలంలో ఈ విలువ సుమారు 253 శాతం పెరిగి 6.6 బిలియన్లకు చేరుకుంది. 2018లో ఈ విలువ 1.3 బిలియన్ డాలర్లయితే, 2022లో 4.5 బిలియన్ డాలర్లని మహీంద్రూ వెల్లడించారు. భారత-అమెరికాల మధ్య మధ్య ద్వైపాక్షిక ఎల్రక్టానిక్స్ వాణిజ్యం కూడా 84 శాతం మేర రికార్డు స్థాయిలో పెరిగిందని పేర్కొన్నారు. 2021-22 జనవరి-సెప్టెంబర్ మధ్య ఈ విలువ 4.9 బిలియన్ డాలర్లయితే, 2022-23 ఇదే కాలంలో ఈ విలువ 9 బిలియన్ డాలర్లకు పెరిగిందని పేర్కొన్నారు. 2023లో ద్వైపాక్షిక ఎల్రక్టానిక్స్ వాణిజ్య విలువ 8.4 బిలియన్ డాలర్లుకాగా, దశాబ్ద కాలంలో ఈ విలువను 100 బిలియన్ డాలర్లు చేర్చాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ బాటలో ఇండో%--%అమెరికా టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**భారీ లక్ష్యం సాధనే ధ్యేయం**

కాగా, భారత్%--%అమెరికా టాస్క్ ఫోర్స్ ఫర్ ఎల్రక్టానిక్స్ కేవలం స్వల్ప కాలిక ప్రయోజనాలకు సంబంధించినది కాదని టాస్క్ ఫోర్స్ ఆన్ ఎల్రక్టానిక్స్ చైర్మన్ ఆర్ఎస్ శర్మ పేర్కొన్నారు. భారీ ఎగుమతులకు సంబంధించి ఒక లక్ష్యాన్ని నెలకొల్పడానికి ఉద్దేశించినదని వివరించారు. "ప్రస్తుత ద్వైపాక్షిక వాణిజ్యం 9 నెలల్లో 9 బిలియన్ డాలర్లుగా అంచనా. ఇది చక్కటి అభివృద్ధిగా మేము పరిగణిస్తున్నాము. ఇప్పుడు మా లక్ష్యం ఈ వేగాన్ని మరింత పెంచడం. అమెరికా ఎల్రక్టానిక్స్ మార్కెట్‌లో భారత్ స్థానాన్ని గణనీయంగా మెరుగుపరచాలన్నది మా లక్ష్యం' అని మీడియాతో ఆయన అన్నారు. అమెరికాకు భారత్ ఎల్రక్టానిక్స్ ఎగుమతుల పెరుగుదల ప్రపంచ ఎల్రక్టానిక్స్ మార్కెట్‌లో మన దేశ సామర్థ్యాన్ని తెలియజేస్తోందని పేర్కొన్నారు. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం ప్రపంచ ఎల్రక్టానిక్స్ వాణిజ్యంలో భారత్ ప్రాముఖ్యతను వెల్లడిస్తోందన్నారు. ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్ ఎగుమతులపై భారత్ ప్రధానంగా దృష్టి సారిస్తున్నట్లు వివరించారు. ఈ విభాగంలో రాబోయే 3 నుంచి 5 సంవత్సరాల్లో 5 రెట్లు వృద్ధిని భారత్ సాధించగలమని తాము భావిస్తున్నట్లు తెలిపారు.

చైనా నుండి అమెరికాకు మొత్తం దిగుమతుల్లో ఎల్రక్టానిక్స్ వాటా 2018లో 46 శాతం. జనవరి%--%సెప్టెంబర్ 2023లో ఇది 24 శాతానికి తగ్గింది. 2018 అనేక చైనా వస్తువులపై 25 శాతం సుంకాలను (ట్రంప్ టారిఫ్‌లు) అమెరికా విధించిన సంగతి తెలిసిందే. మరోవైపు వియత్నాం, తైవాన్‌ల నుంచి అమెరికాకు 2018 నుంచి 2022 మధ్య భారీగా ఎల్రక్టానిక్స్ ఎగుమతులు పెరగడం గమనార్హం. ఆయా దేశాల నుంచి వరుసగా ఎగుమతులు 420 శాతం, 239 శాతం మేర పెరిగాయి. క్లిష్టమైన భౌగోళిక రాజకీయ సమస్యలు, సరఫరా గొలుసులను వైవిధ్యం వంటి అంశాలపై ప్రపంచ వ్యాప్తంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో ఈ పరిణామాలు చోటుచేసుకుంటుండడం గమనార్హం.

# రికార్డు స్థాయి దిశగా ఫారెక్స్

### 618.9 బిలియన్ డాలర్లకు పురోగతి

### ఇప్పటి వరకూ రికార్డు స్థాయి 645 బిలియన్ డాలర్లు



ముంబై: భారత్ విదేశీ మారకపు (ఫారెక్స్) నిల్వల పరిమాణం రికార్డుల స్థాయిగా కదులుతోంది. జనవరి 12వ తేదీతో ముగిసిన వారంలో నిల్వలు 1.63 బిలియన్ డాలర్లు పెరిగి 618.9 బిలియన్ డాలర్లకు ఎగశాయి. 2021 అక్టోబర్‌లో ఫారెక్స్ నిల్వలు ఆల్‌టైమ్ గరిష్ట స్థాయి 645 బిలియన్ డాలర్లకు ఎగశాయి. రూపాయి పటిష్టతను కాపాడడం, అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో గరిష్ట స్థాయిల నుంచి దాదాపు 100 బిలియన్ డాలర్లకుపైగా తగ్గినప్పటికీ తిరిగి కొంత ఒడిదుడుకులతో ఎగువదిశగా ఫారెక్స్ నిల్వలు ఎగశాయి. ప్రస్తుత దేశ ఫారెక్స్ నిల్వలు 13 నెలల దిగుమతులకు సరిపోతాయని అంచనా.మొత్తం నిల్వల్లో ప్రధాన భాగంగా ఉన్న డాలర్ల రూపంలోని ఫారిన్ కరెన్సీ అసెట్స్ 1.859 బిలియన్ డాలర్లు ఎగసి 548.508 బిలియన్ డాలర్లకు ఎగశాయి.

- పసిడి నిల్వల విలువ 242 మిలియన్ డాలర్ల పెరిగి 47.247 బిలియన్ డాలర్లకు ఎగసింది.
- అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్)- స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ (ఎస్‌డీఆర్) విలువ 12 మిలియన్ డాలర్లు పెరిగి 18.31 బిలియన్ డాలర్లకు చేరింది.
- ఐఎంఎఫ్ వద్ద భారత్ నిల్వల 6 మిలియన్ డాలర్లు పెరిగి 4.872 బిలియన్ డాలర్లకు ఎగసింది.




## ఇంటర్నెట్ వినియోగదారులకు శుభవార్త!

ఇంటర్నెట్ వినియోగదారులకు శుభవార్త. త్వరలో దేశంలో శాటిలైట్ ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటికే ప్రపంచంలోని పలు దేశాల్లో శాటిలైట్ ఇంటర్నెట్‌ను అందించే ఎలాన్ మస్క్ సంస్థ స్టార్‌లింక్‌కు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే అందుకు సంబంధించిన అనుమతులపై కేంద్ర విభాగానికి చెందిన డిపార్ట్‌మెంట్ పర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ (డీపీఐఐటీ) సంతృప్తిని వ్యక్తం చేసినట్లు పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. శాటిలైట్ ఇంటర్నెట్‌ను అందించే విషయంలో స్టార్‌లింక్‌తో పాటు భారత్‌కు చెందిన రిలయన్స్ స్టార్‌లింక్ జియో శాటిలైట్ కమ్యూనికేషన్స్, ఎయిర్‌టెల్ వన్‌వెబ్‌లు అనుమతి కోసం కేంద్రానికి ధరఖాస్తు చేసుకున్నాయి. ఇక తాజాగా స్టార్‌లింక్‌కు డీపీఐఐటీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ స్టార్‌లింక్‌కి లెటర్ ఆఫ్ ఇంటెంట్ (%వాశీ×%) జారీ చేయవచ్చని సంబంధిత వర్గాలు అభిప్రాయం వ్యక్తం చేశాయి. అయితే దీనిపై ఎలాన్ మస్క్ స్పష్టత ఇవ్వాల్సి ఉంది. టెలికాం సెక్రటరీ నీరజ్ మిట్టల్, కమ్యూనికేషన్ శాఖ మంత్రి అశ్వని వైష్ణవ్ ఆమోదం కోసం డాట్ ఒక నోట్‌ను సిద్ధం చేస్తుంది.వారి ఆమోదం పొందిన తర్వాత, డిపార్ట్‌మెంట్‌లోని శాటిలైట్ కమ్యూనికేషన్స్ వింగ్ అధికారికంగా స్టార్‌లింక్‌కి అవసరమైన అనుమతులను మంజూరు చేస్తుంది. దీంతో స్టార్‌లింక్ భారత్‌లో తన సేవల్ని వినియోగదారులకు అందించేందుకు దోహదం చేస్తుంది.

# ఆ మాటలు విని రజనీకాంత్ కన్నీళ్లు పెట్టుకున్నారు



తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ కుమార్తె ఐశ్వర్య దర్శకత్వం వహించిన చిత్రం 'లాల్ సలామ్'. విష్ణు విశాల్ హీరోగా నటించగా.. రజనీ అతిథి పాత్ర పోషించారు. చెన్నైలో జరిగిన ఈ సినిమా ఆడియో విడుదల కార్యక్రమంలో ఐశ్వర్య.. రజనీపై వస్తోన్న ట్రోల్స్ గురించి మాట్లాడారు.

"సోషల్ మీడియాకు నేను చాలా దూరంగా ఉంటా. ఆన్‌లైన్ నెగెటివిటీ గురించి నా టీమ్ తరచూ చెబుతుంటుంది. వాటి వల్ల నేను ఆగ్రహానికి గురైన సందర్భాలున్నాయి. మేమూ మనుషులమే. మాకు మనసు, భావోద్వేగాలు ఉంటాయి. ఈ మధ్య కాలంలో నా తండ్రిని 'సంఘీ' అంటూ విమర్శలు చేస్తున్నారు. ఏదైనా రాజకీయ పార్టీకి మద్దతు ఇచ్చేవారిని అలా పిలుస్తారని తెలుసుకున్నా. రజనీకాంత్ సంఘీ కాదు. అలా అయితే.. ఆయన 'లాల్ సలామ్'లో నటించేవారు కాదు" అని పేర్కొన్నారు. ఐశ్వర్య మాటలు విన్న రజనీకాంత్ కన్నీళ్లు పెట్టుకున్నారు.

ఇదే వేదికగా రజనీకాంత్ మాట్లాడుతూ.. "జైలర్' ఈవెంట్‌లో భాగంగా 'అర్థమైందా రాజా' అంటూ నేను చేసిన వ్యాఖ్యలను కొంతమంది తప్పుగా అర్థం చేసుకున్నారు. విజయ్‌పై పరోక్షంగా మాటల దాడి చేశానన్నారు. అవి నన్నెంతో బాధించాయి. అతడు నా కళ్ల ముందు పెరిగాడు. టాలెంట్, పట్టుదలతో ఈ స్థాయికి వచ్చాడు. నాకు ఎవరితోనూ పోటీ లేదు. నాకు నేనే పోటీ. మా అభిమానులకు చెప్పేది ఒక్కటే.. మమ్మల్ని పోల్చి చూడొద్దు. 'లాల్ సలామ్' కథ విన్న వెంటనే యాక్ట్ చేయాలని నిర్ణయించుకున్నా. విష్ణు అద్భుతంగా నటించాడు. ఈ సినిమా చూశాక చిత్ర సంగీత దర్శకుడు రెహమాన్.. ఐశ్వర్యను ఎంతగానో మెచ్చుకున్నారు. సినిమా తప్పకుండా విజయం సాధిస్తుంది" అని అన్నారు.

# ఆ సినిమాపై రాధిక ఆగ్రహం

ఒక సినిమాపై అసహనం వ్యక్తం చేస్తూ నటి రాధిక శరత్‌కుమార్ తాజాగా ఎక్స్ (ట్విటర్)లో పోస్ట్ పెట్టారు. "ఏదైనా సినిమా చూసి మీరు విసిగిపోయారా? నాకు అయితే ఒక చిత్రాన్ని మధ్యలోనే ఆపేయాలనిపించింది. చాలా ఆగ్రహంగా ఉంది" అని ఆమె రాసుకొచ్చారు. ఇది నెట్టింట వైరల్‌గా మారింది. దీనిపై నెటిజన్లు పలు రకాలుగా స్పందిస్తున్నారు. రాధిక మాట్లాడుతున్నది తాజాగా ఓటీటీలో విడుదలైన 'యానిమల్' గురించేనని భావిస్తున్నారు. "మీరు మాట్లాడుతున్నది 'యానిమల్' గురించే కదా" అంటూ కామెంట్స్ పెడుతున్నారు. రణ్‌బీర్ కపూర్, రష్మిక నటించిన 'యానిమల్'కు సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహించారు. అంతటా భారీ వసూళ్లు రాబట్టినప్పటికీ.. సినిమాలోని చాలా సన్నివేశాల్లో హింసను తీవ్రస్థాయిలో చూపించారని పలువురు విమర్శలు చేశారు. కొన్ని సన్నివేశాల్లో స్త్రీని తక్కువ చేసి చూపించారంటూ సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తంచేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఇది నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైంది. ఈ క్రమంలోనే రాధిక ట్వీట్ చేయడంతో ఆమె మాట్లాడుతున్నది దీని గురించేనని పలువురు నెటిజన్లు సందేహం వ్యక్తం చేస్తున్నారు. అయితే, రాధిక మాత్రం తాను ఏ చిత్రం గురించి మాట్లాడుతున్నదనేది మాత్రం చెప్పకపోవడం గమనార్హం.



# సినిమాను దేవాలయంగా భావిస్తున్నారు



ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో ఆయన సినిమాటిక్ యూనివర్స్ నుంచి వచ్చిన ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్ హీరో చిత్రం 'హను-మాన్'. తేజ సజ్జా హీరోగా ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కే నిరంజన్‌రెడ్డి నిర్మించారు. సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రానికి చక్కటి ఆదరణ లభిస్తున్నది.


ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ శనివారం గ్రాటిట్యూడ్ మీట్ నిర్వహించింది. దర్శకుడు ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ.. నిరంజన్ గారి లాంటి నిర్మాత దొరకడం మా అదృష్టం. 'హను-మాన్' విజయం ప్రేక్షకులదే. ఎన్నో క్లోజింగ్ థియేటర్స్ ఈ సినిమాతో ఓపెన్ కావడం ఆనందాన్నిచ్చింది. మూడో వారంలోనూ హౌస్‌ఫుల్ బోర్డు చూడటం మేకర్స్‌కి గొప్ప తృప్తినిస్తుంది. ఈ సినిమా ఇంకా చాలా రోజులు ఆడుతుంది. 'హను-మాన్'కు చాలా వేడుకలు చేయనున్నాం. ఈ సినిమాకు పనిచేసినవాళ్లందరికి గిఫ్ట్స్ ఉండబోతున్నాయి. ప్రేక్షకులు 'హను-మాన్' సినిమాను చూస్తూ థియేటర్లను దేవాలయాలుగా భావిస్తున్నారు. సినిమా చూస్తున్న ప్రతి ఒక్కరూ అయోధ్య ఆలయానికి ఐదు రూపాయలు విరాళం చేస్తున్నారు. ఈ సినిమా లాభాలను దేవుళ్లకు, సినిమాలు తీయడానికే ఖర్చు పెడతాం. ఈ చిత్ర సీక్వెల్ 'జై హనుమాన్'తో అందరి రుణం తీర్చుకోబోతున్నాను. 'హను-మాన్' కన్నా 'జై హనుమాన్' వందరెట్లు గొప్పగా ఉంటుంది. ఇంటర్నేషనల్ సినిమా చేయడానికి ప్రయత్నిస్తున్నాం' అన్నారు. హీరో తేజ మాట్లాడుతూ 'సినిమాను ఆదరించిన ప్రేక్షకులకు పాదాభివందనం' అని అన్నారు.



## 'ఆదిపురుష్'.. ఆ సీన్స్ నన్ను బాధించాయి: ప్రశాంత్ వర్మ

హను-మాన్‌తో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు దర్శకుడు ప్రశాంత్ వర్మ. ఈ సినిమా సక్సెస్‌లో భాగంగా హిందీ మీడియాకు ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. 'ఆదిపురుష్'పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అందులోని కొన్ని సన్నివేశాలు తనకెంతో నచ్చాయని అన్నారు. "ఆదిపురుష్'లోని కొన్ని సన్నివేశాలు నాకెంతో నచ్చాయి. వాటిని తెరకెక్కించిన తీరు నన్ను ఆశ్చర్యపరిచింది. అయితే, కొన్ని సీన్స్ తీర్చిదిద్దిన తీరు నాకేమాత్రం నచ్చలేదు. నేనే అయితే వాటిని ఇంకా బాగా చేసేవాడిని కదా అనిపించింది. నాకే కాదు.. ఏ ఫిల్మ్ మేకర్‌కైనా ఆ భావన కలుగుతుంది. ఆ సినిమా ఫలితం నాపై ఎలాంటి ప్రభావం చూపించలేదు. టీమ్ అందరి సహకారంతో నేను అనుకున్నవిధంగా 'హను-మాన్'ను తెరకెక్కించగలిగా." అని చెప్పారు.

## మీరుంటే చాలు!



'టైమ్ వచ్చినప్పుడు అస్సలు టైమ్ ఉండదు..' సినీజనాలకు బాగా వర్తించే డైలాగ్ ఇది. సక్సెస్‌లో ఉన్న యాక్టర్లకు తీరిక ఉండదు. కాల్‌షీట్లు హాట్ కేకుల్లా అమ్ముడవుతుంటాయి. ఇప్పుడు ఈ సూత్రం ఓటీటీ యాక్టర్లకు మరింత అన్వయం అవుతుంది. ఓటీటీలో సత్తాచాటుతున్న నటుల కోసం నిర్మాణ సంస్థలు క్యూ కడుతున్నాయి. 'మీకు టైమ్ ఉన్నప్పుడే ప్రాజెక్టు మొదలుపెడతామ'ని ఓటీటీ స్టార్లను బతిమాలుకుంటున్నాయి. ఓటీటీ వచ్చినప్పుడు 'ఫోన్‌లో ఎంతమంది చూస్తారు?' అనుకున్నారు. కానీ, ఇప్పుడు ఓటీటీ కంటెంట్‌కే మా ఓటు అంటున్నారు ప్రేక్షకులు. ఇక్కడ హిట్టయిన నటులు.. సినిమా అవకాశాలు వచ్చినా ఓకే చెప్పలేనంత బిజీ అయిపోయారు. మనోజ్ బాజ్‌పాయ్, షెఫాలీ షా, పంకజ్ త్రిపాఠి తదితర నటుల కాల్‌షీట్ల కాస్ట్ అమాంతం పెరిగిపోయింది. ఒక్కో కాల్షీట్‌కు రూ.7 లక్షల వరకు డిమాండ్ చేస్తున్నారట. మొత్తంగా ఒక వెబ్‌సిరీస్‌కు రూ.3 కోట్ల నుంచి రూ.5 కోట్లు తీసుకునే రేంజ్‌కు చేరుకున్నారు.





# సమర యోధురాలి పాత్రలో..

అగ్ర కథానాయిక శృతిహాసన్ పట్టిందల్లా బంగారమవుతున్నది. ఈ భామ నటించిన సినిమాలన్నీ విజయం సాధిస్తుండటంతో అదృష్ట నాయిక అంటూ అభిమానులు సంబరపడిపోతున్నారు. గత ఏడాది తెలుగులో వీరసింహారెడ్డి, వాల్తేరు వీరయ్య, సలార్, హాయ్ నాన్న సినిమాలు ఈ అమ్మడికి మంచి విజయాలను అందించాయి. ఈ నేపథ్యంలో కథల ఎంపికలో మరింత వైవిధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించుకుందట శృతిహాసన్. తాజా సమాచారం ప్రకారం తమిళంలో 'వేలు నాచ్చియార్' అనే వీర వనిత పాత్రలో నటించబోతున్నదట. స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్న ధీర వనితగా తమిళనాట వేలు నాచ్చియార్ ప్రసిద్ధికెక్కింది. కథలోని దేశభక్తి అంశాలు, తన పాత్రలోని ధీరత్వం నచ్చడంతో ఈ సినిమాకు శృతిహాసన్ ఓకే చెప్పిందని తమిళ సినీ వర్గాల్లో వినిపిస్తున్నది. ఇప్పటివరకు ఎక్కువగా గ్లామర్ రోల్స్‌లోనే కనిపించిన ఈ అమ్మడు తొలిసారి స్వాతంత్ర్య పోరాట నేపథ్య కథలో నటిస్తుండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. దాదాపు నాలుగేళ్ల విరామం తర్వాత మాతృభాష తమిళంలో శృతిహాసన్ నటించబోతున్న చిత్రమిదే కావడం విశేషం.

## బహుముఖ ప్రతిభకు తార్కాణం: హర్షివ్ కార్తీక్

తెలుగు సినిమాలో తనదైన ముద్ర వేయడానికి సిద్ధమౌతున్నారు హర్షివ్ కార్తీక్. తను ప్రధాన పాత్ర పోషించడంతో పాటు రచన, నిర్మాణం, దర్శకత్వం వహిస్తున్నారు. 'బహుముఖం' అనే ఈ చిత్రానికి గుడ్, బ్యాడ్ & యాక్టర్ అనేది ట్యాగ్‌లైన్. సస్పెన్స్ డ్రామా థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న ఈ చిత్రం అట్లాంటా, మాకాన్, కాంటన్, జార్జియా, యుఎస్ఏ పరిసర ప్రాంతాలలో చిత్రీకరణ జరుపుకుంది. స్వర్ణిమా సింగ్, మరియా మార్టినోవా ఈ చిత్రంలో కథానాయికలు. క్రిస్టల్ మౌంటైన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందిన ఈ చిత్రానికి అరవింద్ రెడ్డి సహ నిర్మాత. ల్యూక్ ఫ్లెచర్ సినిమాటోగ్రాఫర్ కాగా, శ్రీచరణ్ పాకాల బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించారు. రామస్వామి, హర్షివ్ కార్తీక్ డైలాగ్స్ అందించిన ఈ చిత్రానికి ఫణి కళ్యాణ్ సంగీతం సమకూరుస్తున్నారు. హర్షివ్ కార్తీక్, గ్యారీ బిహెచ్‌తో పాటు ఎడిటింగ్ కూడా నిర్వహిస్తున్నారు!!

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038